1st Year Happy Work Anniversary.

షణ్ముఖ

SHANMUKHAVELUGU

RNI : APTEL / 2023 / 89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు

తెలుగు దినపత్రిక

Good for Health

Best for Readers

THE POWER OF RK PEN

సంపుటి : 2 సంచిక : 280 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ ఆదివారం 28 సెప్టెంబర్ 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 02 ISSUE : 280 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Sunday 28 September 2025 PAGES : 8 PRICE : 3/-

## ఉగ్రవాదంపై సహనం చూపొద్దు



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,సెప్టెంబర్ 27)

ఉగ్రవాదంపై ప్రపంచం ఏ మాత్రం సహనం చూపకూడదని భారత విదేశీ వ్యవహారాల మంత్రి ఎస్ జైశంకర్ పేర్కొన్నారు. గురువారం న్యూయార్క్‌లో జరిగిన బీ20 విదేశాంగ మంత్రుల సమావేశంలో ప్రసంగించారు. ఉగ్రవాదుల మధ్య విస్తృత నెట్‌వర్క్‌ను దృష్టిలో ఉంచుకుని చర్యలు తీసుకునేవారే అంతర్జాతీయ సమాజానికి పెద్ద సేవ చేస్తారని జైశంకర్ వివరించారు. ఆర్థిక అస్థిరత్వం, ఘర్షణలు, ఉగ్రవాదం వంటి సవాళ్లను ప్రపంచం ఎదుర్కొంటోందని, ఐక్య రాజ్య సమితి వంటి ప్రపంచ సంస్థలు సంక్షోభాలను పరిష్కరించడంలో విఫలం అవుతున్నాయని విమర్శించారు. ఐరాసలో సంస్కరణల అవసరం ఎప్పుడూ లేనంతగా ఉందని, ప్రపంచ పాలనను మరింత నిర్మాణాత్మకంగా, జవాబుదారీగా మార్చాలని పిలుపునిచ్చారు. బి20 సభ్య దేశాలకు ప్రపంచ స్థిరత్వాన్ని బలోపేతం చేసే బాధ్యత ఉందని, చర్చల ద్వారా ఉగ్రవాదాన్ని గట్టిగా ఎదుర్కోవాలని సూచించారు. అంతర్జాతీయ శాంతి, ప్రపంచ అభివృద్ధి మధ్య సంబంధం ఉందని, అయితే ఇటీవలి కాలంలో రెండూ ఏకకాలంలో క్షీణించాయని, ఫలితంగా ముఖ్యంగా దక్షిణార్ధగోళ దేశాలకు నష్టం జరిగిందని ఆయన తెలిపారు. ఉక్రెయిన్, గాజా యుద్ధాలు ప్రపంచ ఇంధనం, ఆహారం, ఎరువుల భద్రతను ప్రభావితం చేస్తున్నాయని చెప్పారు. -మిగతా 2లో

## అమరావతికి అంతర్జాతీయ లా వర్సిటీ... కీలక బిల్లులకు మండలి ఆమోదం



2

- అమరావతిలో అంతర్జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం ఏర్పాటుకు ఆమోదం
- వర్సిటీ కోసం 55 ఎకరాలు కేటాయించిన కూటమి ప్రభుత్వం
- ఏపీ విద్యార్థులకు 25 శాతం సీట్లు రిజర్వ్ చేస్తూ నిర్ణయం
- విదేశీ వర్సిటీల రాకను సులభతరం చేసేలా ప్రైవేటు వర్సిటీల చట్టంలో మార్పులు
- కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు ప్రక్రియ ప్రారంభమైందని మంత్రి లోకేశ్ వెల్లడి
- మండలిలో మూడు కీలక విద్యా బిల్లులను ప్రవేశపెట్టి ఆమోదింపజేసుకున్న ప్రభుత్వం

## అక్టోబర్ 16న ఆంధ్రప్రదేశ్‌కు ప్రధాని మోదీ



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,సెప్టెంబర్ 27)

ప్రధాని నరేంద్ర మోదీ అక్టోబర్ 16న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రానున్నారు. కర్నూలు, నంద్యాల జిల్లాల్లో ఆయన పర్యటించనున్నారు. శ్రీశైలం మల్లికార్జున స్వామిని ఆయన దర్శించుకోనున్నారు. -మిగతా 2లో

# దేశవ్యాప్తంగా బీఎస్ఎన్ఎల్ 4జీ...

## సీఎం చంద్రబాబు స్పందన



- విజయవాడలో బీఎస్ఎన్ఎల్ 4జీ సేవల ప్రారంభోత్సవం
- కార్యక్రమంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రి పెమ్మసాని
- భద్రతకు క్వాంటం కంప్యూటింగ్ ఎంతో అవసరమని వ్యాఖ్య
- టెక్నాలజీ మార్పును ఎవరూ ఆపలేరని స్పష్టం చేసిన చంద్రబాబు

(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 27)

విజయవాడలో శనివారం జరిగిన బీఎస్ఎన్ఎల్ స్వదేశీ 4జీ నెట్‌వర్క్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశ వ్యాప్తంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ క్వాంటం మిషన్‌ను ముందుకు తీసుకెళ్తున్నారని గుర్తుచేశారు. అందులో భాగంగానే అమరావతిలో ఈ అత్యాధునిక కంప్యూటర్‌ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబుతో పాటు కేంద్ర టెలికమ్యూనికేషన్ల శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రి సత్యకుమార్ యాదవ్, ఎంపీ కేశినేని శివనాథ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, బీఎస్ఎన్ఎల్ అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు -మిగతా 2లో

## హైదరాబాద్ వరద బాధితులకు అండగా నిలవండి అభిమానులకు పవన్ సూచన



(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 27)

హైదరాబాద్ వరద బాధితులకు అండగా నిలవాలని అభిమానులకు ఏపీ డిప్యూటీ సీఎం, సినీనటుడు పవన్ కల్యాణ్ సూచించారు. జనసేన తెలంగాణ నాయకులు, శ్రేణులకు ఈమేరకు దిశానిర్దేశం చేశారు. -మిగతా 2లో

## వాంగ్‌చుక్‌కు పాకిస్థాన్‌తో సంబంధాలపై దర్యాప్తు లద్దాఖ్ డీజీపీ



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,సెప్టెంబర్ 27)

లద్దాఖ్ ఉద్యమ నేత సోనమ్ వాంగ్‌చుక్‌కు పాకిస్థాన్‌తో సంబంధాలు ఉన్నాయనే ఆరోపణలపై దర్యాప్తు చేస్తున్నట్లు డీజీపీ ఎస్‌డీ సింగ్ జామ్వాల్ వెల్లడించారు. లేహ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. వాంగ్‌చుక్‌తో సంబంధాలు కలిగి ఉన్నట్లు అనుమానిస్తున్న ఓ పాకిస్థానీ గూఢచారి ని ఇటీవల అరెస్టు చేసినట్లు చెప్పారు. సోనమ్ నిరసనల వీడియోలను ఆ వ్యక్తి పాకిస్థాన్‌కు పంపినట్లు తెలిపారు. “లద్దాఖ్‌లో చెలరేగిన హింస వెనుక వాంగ్‌చుక్ కీలక వ్యక్తి. ఆయన రెచ్చగొట్టే ప్రసంగాలు చేశారు. నేపాల్, బంగ్లాదేశ్, శ్రీలంకలో చోటుచేసుకున్న నిరసనలను ప్రస్తావించారు. ఆయన నేతృత్వంలో జరిగిన నిరసనల వీడియోలను పొరుగు దేశానికి రిపోర్ట్ చేస్తున్న ఓ పీఐవోను ఇటీవల అరెస్టు చేశాం. అదేవిధంగా వాంగ్‌చుక్ విదేశీ పర్యటనల్లో కొన్ని అనుమానాస్పదంగా ఉన్నాయి. పాకిస్థాన్‌లో ‘ది డాన్’ నిర్వహించిన కార్యక్రమానికి హాజరయ్యారు. బంగ్లాదేశ్‌నూ సందర్శించారు. వాంగ్‌చుక్ స్వచ్ఛంద సంస్థకు విదేశీ నిధులపై ప్రస్తుతం దర్యాప్తు జరుగుతోంది. కేంద్రం, లద్దాఖ్ ప్రతినిధుల మధ్య చర్చలను అడ్డుకునేందుకు ఆయన యత్నించారు. ఈ నెల 25న ఇరుపక్షాల మధ్య సమావేశం ఉందని తెలిసీ.. తన నిరాహార దీక్షను కొనసాగించారు. సమావేశానికి ఒక రోజు ముందు రెచ్చగొట్టే వీడియోలు, ప్రకటనలు చేశారు. శాంతియుత వాతావరణాన్ని దెబ్బతీసేందుకు ఉద్దేశపూర్వకంగా యత్నించారు. ఇది హింసకు, మరణాలకు దారితీసింది” అని డీజీపీ జామ్వాల్ తెలిపారు.

**చొరబాటుకు సిద్ధంగా.. సరిహద్దుల్లో ఉగ్రవాదులు: బీఎస్ఎఫ్ ఐజీ**

లద్దాఖ్ హింసలో విదేశీ కుట్ర జరిగిందంటూ లెఫ్టినెంట్ గవర్నర్ కవీందర్ గుప్తా చేసిన ఆరోపణలపై డీజీపీ స్పందించారు. ఇటీవలి ఘటనల అనంతరం ముగ్గురు నేపాల్ పౌరులు బుల్లెట్ గాయాలతో ఆసుపత్రిలో చేరారని, మరికొందరి ప్రమేయం కూడా వెలుగులోకి వచ్చిందన్నారు. మొత్తం 50 మందిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. వారిలో దాదాపు 10-12 మందిని ప్రధాన నిందితులుగా అనుమానిస్తున్నట్టు చెప్పారు. -మిగతా 2లో

## ఆరు బిల్లులకు ఆమోదం.. శాసనమండలి నిరవధిక వాయిదా



(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 27)

ఏపీ శాసనమండలి ఆరు బిల్లులకు ఆమోదం తెలిపింది. అంతర్జాతీయ వర్సిటీ ఏర్పాటు బిల్లు-2025ను మండలి ఆమోదించింది. న్యాయవిద్య, పరిశోధన కోసం అమరావతిలో భారత అంతర్జాతీయ వర్సిటీ ఏర్పాటు చేయాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. ఏపీ ప్రైవేటు వర్సిటీల (స్థాపన, క్రమబద్ధీకరణ) చట్టం-2025, ఏపీ వర్సిటీల సవరణ బిల్లు-2025ను శాసనమండలి ఆమోదించింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు కుష్టువ్యాధి అనే పదం తొలగించేందుకు చేసిన చట్టసవరణకు మండలి ఆమోదం తెలిపింది. ఏపీ వ్యవసాయభూమి ( వ్యవసాయేతర ప్రయోజనాలకు మార్పు) చట్టం 2006 బిల్లు, ఏపీ పబ్లిక్ సర్వీసులకు నియామకాల నియంత్రణ, వేతన సరళీకరణ బిల్లు-2025, టెన్నిస్ క్రీడాకారుడు సాకేత్ సాయిని డిప్యూటీ కలెక్టర్‌గా నియమించే ప్రతిపాదన కోసం చేసిన చట్టసవరణను సభ ఆమోదించింది. ఏపీ వస్తుసేవల పన్ను (సవరణ) బిల్లు-2025కు శాసనమండలి ఆమోదం లభించింది. అనంతరం ఛైర్మన్ మోషేన్ రాజు శాసనమండలిని నివధిక వాయిదా వేశారు.

## హైకోర్టు ఆదేశాలను స్వాగతించిన జగన్.. ‘సత్యమేవ జయతే’ అంటూ ట్వీట్

- సవీంద్ర రెడ్డి అరెస్టు కేసులో సీబీఐ విచారణకు హైకోర్టు ఆదేశం
- విచారణ జరిపి నివేదిక సమర్పించాలని ఆదేశం
- రాష్ట్రంలో అరెస్టులు సర్వసాధారణంగా మారాయన్న జగన్



2

## వేగవంతమైన వాణిజ్యం కోసమే నాలా చట్టం రద్దు: మంత్రి అనగాని

(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 27)

వేగవంతమైన వాణిజ్యాన్ని (ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్) మరింత ప్రోత్సహించేందుకే నాలా చట్టాన్ని రద్దుచేశామని రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ భూమి (వ్యవసాయేతర ప్రయోజనాల కోసం మార్పు) చట్టం- 2006, (2006లోని 3వ చట్టం) రద్దు బిల్లును శుక్రవారం ఆయన శాసనసభలో ప్రవేశపెట్టారు. ‘స్థానిక, పట్టణాభివృద్ధి సంస్థల నియంత్రణతో వ్యవసాయ భూమిని వ్యవసాయేతర భూమిగా మార్చేందుకు అనుమతి తెచ్చుకోవడం పెద్ద సమస్యగా మారింది. భూ యజమానులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి. అధికారులు ఇతర పనుల్లో నిమగ్నం కావడంతో అనుమతుల మంజూరులో ఆలస్యమవుతోంది. భవనాలు, పారిశ్రామిక నిర్మాణాల్లో జాప్యం జరుగుతోంది. కలెక్టర్ల సమావేశంలో నాలా చట్టాన్ని రద్దు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. ఆయన ఆదేశాల మేరకు సభ ఆమోదం కోసం బిల్లు ప్రవేశ పెట్టాము’ అని మంత్రి తెలిపారు.



# గత ప్రభుత్వంలో లక్షల కోట్ల ప్రజాధనం దుర్వినియోగం

## అయినా జగనన్న కాలనీలను పూర్తి చేయలేదు

## జగనన్న లే ఔట్లపై ఎమ్మెల్యే కందుల అసెంబ్లీలో ప్రశ్న



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, సెప్టెంబర్ 27)

మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి రాష్ట్ర అసెంబ్లీలో జగనన్న లేఔట్ల పై ప్రశ్నను లేవనెత్తారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం లక్షల కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని, కానీ జగనన్న కాలనీలో జగనన్న కాలనీలను మాత్రం పూర్తి చేయలేదని అన్నారు. గత ప్రభుత్వంలో కొండ పోరంబోకు భూములను, వాగు పోరంబోకు భూములను జగనన్న కాలనీలకు కేటాయించారన్నారు. మార్కాపురం పట్టణానికి 129 ఎకరాల వాగు పోరంబోకు భూములను, మరో 84 ఎకరాల భూములు కొనుగోలు ద్వారా జగనన్న కాలనీలకు కేటాయించారని వాటిలో ఒక లేఅవుట్ పట్టణమునకు ఎనిమిది కిలోమీటర్ల దూరంలో మరొక లేఔట్ పట్టణానికి 10 కిలోమీటర్ల దూరంలో ఉన్నదని అన్నారు. మొదటి ఫేజ్‌లో 3732 ప్లాట్లను వేసి 2,300 గృహాలు మంజూరు చేశారన్నారు. సెకండ్ ఫేజ్‌లో 3140 ప్లాట్లను వేసి 2259 గృహాలు మంజూరు చేశారని మొత్తంగా 4559 గృహాలు మంజూరు చేశారన్నారు. కానీ వాటిలో చేరెందుకు ఏ ఒక్క కుటుంబం సుముఖంగా లేదని కోట్ల రూపాయల ప్రజాధనం దుర్వినియోగం అయిందన్నారు. ఇప్పటికైనా జగనన్న కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పిస్తే వాటిలో చేరేందుకు లబ్ధిదారులు ఇష్టపడతారని, దీని ద్వారా మన ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని అన్నారు. ఈ అవకాశం ఇచ్చినందుకు స్పీకర్‌కి ధన్యవాదాలు తెలిపారు.

మొదటి పేజీ తరువాయి

# దేశవ్యాప్తంగా బీఎస్ఎన్ఎల్ 4జీ...

మాట్లాడుతూ.. సాంకేతిక రంగంలో ప్రతి పదేళ్లకు ఒకసారి కొత్త ఆవిష్కరణలు వస్తుంటాయని, టెక్నాలజీలో మార్పును ఎవరూ ఆపలేరని అన్నారు. బీఎస్ఎన్ఎల్ 4జీ సేవల ప్రారంభంతో ప్రభుత్వ రంగ సంస్థ సేవలు మరింత విస్తృతం అయ్యాయని ఆయన పేర్కొన్నారు. దేశీయంగా అభివృద్ధి చేసిన 4జీ టెక్నాలజీని ప్రారంభించడం శుభపరిణామమని అన్నారు.ఇక, వచ్చే ఏడాది జనవరి నాటికి అమరావతిలో రాష్ట్రంలోనే తొలి క్వాంటం కంప్యూటర్ ఏర్పాటు కానుందని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. భవిష్యత్తులో భద్రతా పరమైన అంశాలకు క్వాంటం కంప్యూటింగ్ వ్యవస్థలు ఎంతో కీలకమని ఆయన అభిప్రాయపడ్డారు.

# అమరావతికి అంతర్జాతీయ లా వర్సిటీ... కీలక బిల్లులకు మండలి ఆమోదం

(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 27)

ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా రంగంలో కీలక ముందడుగు పడింది. రాజధాని అమరావతిలో అంతర్జాతీయ స్థాయి న్యాయ విశ్వవిద్యాలయం ఏర్పాటుకు మార్గం సుగమమైంది. దీనితో పాటు ప్రైవేటు విశ్వవిద్యాలయాల స్థాపనను సులభతరం చేసే సవరణ బిల్లులకు, మరికొన్ని మార్పులకు శాసనమండలి ఆమోదం తెలిపింది. రాష్ట్ర విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ఈ మూడు కీలక బిల్లులను మండలిలో ప్రవేశపెట్టగా, సభ వాటికి ఆమోద ముద్ర వేసింది.

### అమరావతిలో న్యాయ విద్యకు కొత్త శోభ

రాష్ట్రంలో న్యాయ విద్య, పరిశోధనలను ప్రోత్సహించే లక్ష్యంతో 'ఇండియా ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ లీగల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ ఆఫ్ ద బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ట్రస్ట్' ఏర్పాటుకు సంబంధించిన బిల్లును మంత్రి లోకేశ్ సభ ముందుంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "గవర్నర్ ప్రత్యేక చొరవతో ఈ ప్రతిష్ఠాత్మక సంస్థను రాష్ట్రానికి సాధించుకోగలిగాం" అని తెలిపారు. అమరావతిలో ఈ విశ్వవిద్యాలయం కోసం కూటమి ప్రభుత్వం 55 ఎకరాల స్థలాన్ని కేటాయించిందని, ఇందులో ఏపీ విద్యార్థులకు 25 శాతం సీట్లు రిజర్వ్ చేయనున్నట్లు ప్రకటించారు. వర్సిటీతో పాటు ఆర్బిట్రేషన్, మీడియేషన్ సెంటర్లను కూడా ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. ఇదే సమయంలో, కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు హామీని నిలబెట్టుకుంటామని, ఆ ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైందని లోకేశ్ స్పష్టం చేశారు.

### ప్రైవేటు, విదేశీ వర్సిటీలకు మార్గం సులభం

గత ప్రభుత్వం ప్రైవేటు విశ్వవిద్యాలయాల చట్టంలో చేసిన కొన్ని సవరణలు అడ్డంకిగా మారాయని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. టాప్-100 గ్లోబల్ యూనివర్సిటీలతో జాయింట్ సర్టిఫికేషన్ డిగ్రీ ఉండాలనే నిబంధన యూజీసీ మార్గదర్శకాలకు విరుద్ధంగా ఉందని, దీనివల్ల కొత్త వర్సిటీల ఏర్పాటు కష్టతరంగా మారిందని అన్నారు. ఈ అడ్డంకిని తొలగించి, రాష్ట్రంలో ఉన్నత విద్యను ప్రోత్సహించేందుకు, ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో విశ్వవిద్యాలయాల ఏర్పాటును సులభతరం చేసేందుకే ఈ సవరణ బిల్లును తీసుకొచ్చినట్లు ఆయన వివరించారు.

# ఉగ్రవాదంపై సహనం చూపొద్దు

వాటి సరఫరా, లాజిస్టిక్స్‌ల రూపంలో దేశాలపై ఒత్తిడి పెరిగిందని జైశంకర్ ఆందోళన వ్యక్తం చేశారు.

### చాలా దేశాల్లో అవసరమైనంత శ్రామిక శక్తి లేదు

ప్రపంచ దేశాలకు అంతర్జాతీయ శ్రామికశక్తి అవసరం ఉందని.. దాని నుంచి అవి తప్పించుకోలేవని ఎస్.జైశంకర్ పేర్కొన్నారు. చాలా దేశాల్లో జనాభా పరిస్థితుల కారణంగా డిమాండ్‌ను కూడా పూర్తి చేసుకోలేని పరిస్థితి నెలకొందన్నారు. హెచ్-1బీ వీసాల ఫీజు పెంపు నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. అబ్జర్వర్ రీసెర్చ్ ఫౌండేషన్ నిర్వహించిన 'ఎట్ ది ఆర్ట్ ఆఫ్ డెవలప్‌మెంట్: ఎయిడ్, ట్రేడ్, అండ్ డెవలప్‌మెంట్' అనే కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వాంగ్‌చుక్‌కు పాకిస్థాన్‌తో సంబంధాలపై దర్యాప్తు లద్దాఖ్ డీజీపీ

లద్దాఖ్‌కు రాష్ట్ర ప్రతిపత్తి కల్పించాలని, ఆ ప్రాంతాన్ని ఆరో షెడ్యూలు పరిధిలో చేర్చాలని కోరడంతో పాటు పలు డిమాండ్ల సాధన కోసం సాగుతున్న ఉద్యమం ఇటీవల హింసాత్మకంగా మారిన విషయం తెలిసిందే. నలుగురు మృతిచెందగా.. 90 మంది గాయపడ్డారు. ఈ క్రమంలోనే వాంగ్‌చుక్‌ను శుక్రవారం జాతీయ భద్రతా చట్టం (ఎన్ఎస్ఏ) కింద అరెస్టు చేసి వేరే ప్రాంతానికి తరలించారు. ఆయన అరెస్టును కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ సహా ప్రతిపక్షాలన్నీ ఖండించాయి.

# హైకోర్టు ఆదేశాలను స్వాగతించిన జగన్.. 'సత్యమేవ జయతే' అంటూ ట్వీట్

(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 27)

వైసీపీ సోషల్ మీడియా కార్యకర్త సవీంద్ర రెడ్డి అరెస్టు కేసును కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ)కి అప్పగిస్తూ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలపై ఆ పార్టీ అధినేత జగన్ హర్షం వ్యక్తం చేశారు. ఉన్నత న్యాయస్థానం సుమోటోగా ఇచ్చిన ఈ తీర్పును తాను మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నానని తెలుపుతూ, 'సత్యమేవ జయతే' అనే హ్యాష్‌ట్యాగ్‌తో ఆయన 'ఎక్స్'లో పోస్ట్ చేశారు.ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వ పాలనలో నెలకొన్న ఆందోళనకర పరిస్థితులకు హైకోర్టు నిర్ణయమే నిదర్శనమని జగన్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు. చంద్రబాబు ప్రభుత్వంలో పోలీసులు కనీసం హైకోర్టు ఆదేశాలను కూడా లెక్కచేయడం లేదని ఆయన ఆరోపించారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించే వారి గొంతులను అణిచివేస్తున్నారని, భావప్రకటనా స్వేచ్ఛను కాలరాస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో అక్రమ కేసులు, చట్టవిరుద్ధమైన అరెస్టులు సర్వసాధారణంగా మారాయని, సెక్షన్ 111ని దుర్వినియోగం చేయడం నిత్యకృత్యమైందని ఆయన దుయ్యబట్టారు. ఈ నేపథ్యంలో, సరైన విచారణ జరిపి ప్రజల హక్కులను కాపాడాల్సిన అవసరాన్ని హైకోర్టు తన ఆదేశాల ద్వారా స్పష్టం చేసిందని జగన్ అభిప్రాయపడ్డారు.కేసు వివరాల్లోకి వెళితే... తాడేపల్లిలో నివాసం ఉంటున్న సవీంద్ర రెడ్డిని లాలాపేట పోలీసులు అక్రమంగా నిర్బంధించారని, ఆ తర్వాత పత్తిపాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని పాత కేసులో అరెస్టు చూపించేందుకు తప్పుడు పత్రాలు సృష్టించారని ఆరోపిస్తూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం, ఈ వ్యవహారంపై పూర్తిస్థాయి దర్యాప్తు జరపాలని నిన్న కీలక ఆదేశాలు జారీ చేసింది. కేసుపై సమగ్ర విచారణ జరిపి ప్రాథమిక నివేదికను తమకు సమర్పించాలని సీబీఐని ఆదేశించింది. అనంతరం తదుపరి విచారణను అక్టోబర్ 13వ తేదీకి వాయిదా వేసింది.

## అక్టోబర్ 16న ఆంధ్రప్రదేశ్‌కు ప్రధాని మోదీ

కర్నూలులో మోదీతో కలిసి కూటమి నేతల రోడ్‌షో ఉండనుంది. జీఎస్టీ సంస్కరణలపై మోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ భారీ ర్యాలీ నిర్వహించనున్నారు. పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రధాని శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. ఈ మేరకు మోదీ పర్యటన వివరాలను మంత్రి నారా లోకేశ్ శాసనమండలి లాబీలో మంత్రులు, ఎమ్మెల్సీల వద్ద ప్రస్తావించారు.

## హైదరాబాద్ వరద బాధితులకు అండగా నిలవండి అభిమానులకు పవన్ సూచన

వరద బాధితులకు ధైర్యం చెప్పి సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలన్నారు. హైదరాబాద్ సహా తెలంగాణలో భారీవర్షాలు కురుస్తున్నాయని చెప్పారు. మూసీ వరద కారణంగా ఎంజీబీఎస్‌తో పాటు పరిసరాలు నీటమునిగాయని పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే సహాయక చర్యలు చేపట్టిందని వివరించారు. ప్రభుత్వ సూచనలు, వాతావరణ హెచ్చరికలను ప్రజలు అనుసరించాలని సూచించారు.

# రాష్ట్రస్థాయి సీనియర్ సెపక్ తక్రా క్రీడా పోటీలు ప్రారంభం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 27)

ఈ నెల 27 నుంచి 28వ తేదీ వరకు ప్రకాశం జిల్లా ఒంగోలు పట్టణంలో 35వ రాష్ట్రస్థాయి సీనియర్ సెపక్ తక్రా మెన్ అండ్ వుమెన్ క్రీడా పోటీలు డా.పి. ఆనంద్, జిల్లా క్రీడా మైదానం నందు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి కామేపల్లి సీతారామయ్య (ఛైర్మన్ పిడిసిసి) ఈ క్రీడా పోటీలకు హాజరయ్యి పోటీలను లాంచనంగా ప్రారంభించారు. అదేవిధంగా ఈ పోటీలకు విశిష్ట అతిథిలుగా విచ్చేసిన డాక్టర్ ఆర్.కృష్ణ సాయి (మొబైల్ అంబులెన్స్ డాక్టర్), రాష్ట్ర సెపక్ తక్రా క్రీడా సంఘం కార్యదర్శి జి. శ్రీనివాసులు, ప్రకాశం జిల్లా సెపక్ తక్రా క్రీడా సంఘం కార్యదర్శి డి రవిప్రసాద్, ప్రకాశం జిల్లా సెపక్ తక్రా ఈ, సి మెంబర్ ఉమామహేశ్వర్,అలాగే వివిధ జిల్లాల నుంచి వచ్చిన జిల్లా కార్యదర్శులు అధ్యక్షతన ప్రారంభమై క్రీడాకారులు నుంచి గౌరవం వందనం స్వీకరించి, 17 జిల్లాల నుండి పాల్గొన్న క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా పిసిసి ఛైర్మన్ డాక్టర్ సీతారామయ్య మాట్లాడుతూ ఈ సెపక్ తక్రా రాష్ట్రస్థాయి పోటీలు ఒంగోలు పట్టణం నందు నిర్వహించడం అభినందనీయమన్నారు. దేశంలో ఈ క్రీడకు ఉజ్వల భవిష్యత్తు ఉందని తెలిపారు. ఈ సెపక్ తక్రా క్రీడా ద్వారా రాష్ట్ర , కేంద్ర రాష్ట్ర పోలీస్, పోస్టల్, ఇన్కమ్‌టాక్స్, అన్ని కేంద్ర పారామిలిటరీ సర్వీసులో ఈ సెపక్ తక్రా క్రీడ ద్వారా ఉద్యోగాలు లభిస్తున్నాయన్నారు. అదే విధంగా ఎంతో మందికి ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని గౌరవ అతిథులు తెలిపారు. చివరగా క్రీడాకారులు పరిచయం చేసుకుని గౌరవ అతిథులు అందరూ విచ్చేసి క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సపక్తక్రా సంఘం కార్యదర్శి శ్రీనివాసులు మాట్లాడుతూ ఈ పోటీలలో ప్రతిభ కనబరిచే క్రీడాకారులను రాష్ట్ర జట్టుకు వీరు వచ్చేనెల 23వ తేదీ నుంచి 27వ తేదీ వరకు గోవాలో జరగనున్నతదితరులు పాల్గొన్నారు. సీనియర్ జాతీయ స్థాయి సెపక్తక్రా పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ప్రారంభ వేడుకల్లో శిక్షకులు బి శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.






షణ్ముఖ
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం




## ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా ఉత్తమ అవార్డు అందుకున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

(షణ్ముఖ వెలుగు, బాపట్ల, సెప్టెంబర్ 27)
రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా పర్యాటకశాఖ పబ్లిసిటీలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ అందుకున్నారు. (తరువాయి 4లో...)

# వైసీపీలో వర్గపోరు - కోరం కు కష్టాలు

**నేడు సిఎస్‌పురం మండలపరిషత్ సమావేశం**

**ఎంపిటిసి సభ్యులు సమావేశానికి హాజరయ్యేనా ?**

**ఎంపిపి మూడమంచు వెంకటేశ్వర్లు బుర్రా వర్గం**

**9 మంది ఎంపిటిసిలు దద్దాల వర్గం**




(షణ్ముఖ వెలుగు, కనిగిరి, సెప్టెంబర్ 27)
సిఎస్‌పురం వైసీపీలో వర్గపోరు తారా స్థాయికి చేరుకుంది. ఎంపిపి మూడమంచు వెంకటేశ్వర్లు బుర్రాతో ఉన్నారు. పార్టీ ఇన్‌ఛార్జి దద్దాల అయినా బుర్రాతోటే ఆయన పయనిస్తున్నారు. కనిగిరి నియోజకవర్గంలో పార్టీ కార్యక్రమాల్లో ఎంపిపి పాల్గొనడం లేదు. సిఎస్‌పురం మండల పరిషత్‌లో 13 మంది ఎంపిటిసి సభ్యులున్నారు. మాజీ టీడీపీ అధ్యక్షులు బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు అరివేముల టిడిపి ఎంపిటిసిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మిగతా 12 మంది ఎంపిటిసిలు వైసీపీ వారే...కానీ ఎంపిపి వెంకటేశ్వర్లుతో రేగులచలక ఎంపిటిసి తిరుపాలు, ఆర్‌కెపల్లి ఎంపిటిసి లలితమ్మలు ఉంటున్నారు. మిగతా 9 మంది ఎంపిటిసిలు వైసీపీ పార్టీ ఇన్‌ఛార్జి దద్దాల వెంట పయనిస్తున్నారు. మండల పార్టీ కన్వీనర్ మల్లిఖార్జునరెడ్డి సైతం ఎంపిపిని వ్యతిరేకిస్తున్నారు. గత జూన్ 30న మండల పరిషత్ సమావేశం జరిగింది. కోరం లేక సమావేశం వాయిదా పడింది. తిరిగి జులై 1న అత్యవసర సమావేశం నిర్వహించారు. కానీ ఆ సమావేశానికి కూడా దద్దాల వర్గానికి చెందిన ఎంపిటిసిలు గైర్హాజరు కావడంతో కోరం లేక తీర్మాణాలు జరగలేదు. మండలపరిషత్ కోరం లేక పనులకు సంబంధించి తీర్మాణాలు జరగకపోవడంతో 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.1.30 కోట్లు, జనరల్ ఫండ్ నిధులు రూ.20 లక్షలు పంచాయతీలో మూలుగుతున్నాయి. ఎంపిపి మాత్రం తీర్మాణాలు చేయించుకుని ఆ నిధులను నామమాత్రం ఖర్చు పెట్టి నిధులు మింగాలని ఆలోచనతో ఉన్నారని వైసీపీ నాయకులు ఆరోపిస్తున్నారు. ఎంపిటిసిలు మాత్రం ప్రాదేశికం వారీగా నిధులు కేటాయిస్తే సమావేశానికి (తరువాయి 4లో...)

# బాపట్ల గోల్డెన్ సాండ్ రిసార్ట్‌ను వర్చువల్ గా ప్రారంభించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

(షణ్ముఖ వెలుగు, బాపట్ల, సెప్టంబర్ 27)
విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో శనివారం రాత్రి జరిగిన ప్రపంచ పర్యాటక దినోత్సవ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర పర్యాటక, వైద్య ఆరోగ్య శాఖల మంత్రులు కందుల దుర్గేష్, సత్య కుమార్ యాదవ్, ఏపీ టీడీసీ చైర్మన్ బాలాజీలతో కలసి బాపట్లలోని గోల్డెన్ సాండ్ రిసార్ట్ ను వర్చువల్ గా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో (తరువాయి 4లో...)



# ధనలక్ష్మి అలంకరణలో వాసవీ అమ్మవారు

**రూ.1,00,12,251 కొత్త నోట్లతో అలంకరణ**

**రెండు రోజుల పాటు శ్రమించిన ఇంటింటి వాసవి భక్త బృందం**

**భారీ సంఖ్యలో హాజరైన భక్తులు**

(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 27)
పొదిలి పట్టణంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి శాల యందు దసరా శరన్నవరాత్రుల్లో భాగంగా ఆరవ రోజు అయిన శనివారం ధనలక్ష్మి అలకరణలో వాసవి అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. రెండు రోజులుగా అమ్మవారిని అలంకరించేందుకు వాసవి భక్త బృందం, అమ్మవారి భక్త బృందం పేరూరి నీరజ ఆధ్వర్యంలో వారి భక్త బృందం రెండు రోజుల పాటు నిత్యం శ్రమించి అమ్మవారిని రూ.1,00,12,251 (ఒక కోటి పన్నెండు వేల రెండు వందల యాభై ఒకటి)ల నూతన 10, 50, 100, 200, 500 ల నోట్లతో అమ్మవారిని, ఆలయ ప్రాంగణాన్ని సుందరంగా తీర్చిదిద్దారు. ఈ అలంకరణ భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ అలంకరణను చూసేందుకు భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గునుపూడి చెంచు సుబ్బారావు (జిసి), కార్యదర్శి వేమా కృష్ణమూర్తి, పాలకవర్గ సభ్యులు మేడా నరసింహారావు, వేమా వెంకట శ్రీకాంత్, ఓబులశెట్టి మనోజ్, తాతా సాయి శ్రావణ్, కొత్తూరి దత్తసాయినాథ్, యాదాల శ్రావణ్, కొత్తూరి సుధీర్, పందిటి సునీల్, పేర్ల కిరణ్, సామి సూరి, పేరూరి చెంచు నారాయణ, తదితరులు పాల్గొన్నారు. ఆర్యవైశ్య కుటుంబ సభ్యులందరూ ఆర్థికంగా ఆదుకోవడంతోనే ఇంతటి బృహత్తర అలంకరణ సాధ్యమైందని ఆర్యవైశ్య సంఘం సభ్యులు తెలిపారు. (తరువాయి 4లో...)



# రైలులో 9 కిలోల గంజాయి స్వాధీనం

**గంజాయి, మాదకద్రవ్యాల నిర్మూలనపై ప్రకాశం పోలీసుల ఉక్కుపాదం**

**ఒంగోలు రైల్వే స్టేషన్, రైళ్లలో విస్తృత తనిఖీలు**

**కీలక పాత్ర పోషిస్తున్న స్లీపర్ డాగ్ రాక్సీ**

**ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు ఆదేశాల మేరకు అనుమానాస్పద పార్సిళ్లు తనిఖీ**







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 27)
ప్రకాశం జిల్లా పోలీసులు మాదకద్రవ్యాల వినియోగం, రవాణా, విక్రయాలపై ఉక్కుపాదం మోపుతున్నారు. ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు మహిళా పోలీస్ స్టేషన్ సీఐ సుధాకర్ ఆధ్వర్యంలో పోలీసులు, స్పెషల్ పార్టీ, ఈగల్ టీం, సిబ్బంది, మరియు మాదకద్రవ్యాలను గుర్తించే ప్రత్యేక శిక్షణ పొందిన స్లీపర్ డాగ్ రాక్సీ తో కలిసి పలు ఎక్స్‌ప్రెస్ రైళ్ల బోగీలు, రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలు, పార్సెల్ కేంద్రాలు తదితర ప్రదేశాలను పరిశీలించారు. అనుమానాస్పదంగా కనిపించిన పార్సిళ్లు, ప్రయాణికుల వద్ద ఉన్న బ్యాగులు, ఇతర వస్తువులను ఒక్కొక్కటిగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో 26 రాత్రి బొకారో ఎక్స్‌ప్రెస్ (ధన్‌బాద్ – అల్లెప్పీ) రైలులో ఒక యువకుడు (18 సంవత్సరాలు) వద్ద నుండి సుమారు 6 కిలోల గంజాయి, మరొక బోగీలో 3 కిలోల గంజాయి స్వాధీనం చేశారు. మొత్తం 9 కిలోల గంజాయి స్వాధీనం చేసి, తదుపరి దర్యాప్తు కోసం జి.ఆర్.పి. పోలీసులకు అప్పగించారు. ఈ ఆపరేషన్‌లో స్లీపర్ డాగ్ రాక్సీ కీలక పాత్ర పోషించింది. రాక్సీ వాసన ద్వారా అనుమానాస్పద వస్తువులను గుర్తించి, పోలీసుల చర్యలకు దోహదం చేసింది. గంజాయి, మాదకద్రవ్యాల రవాణా, విక్రయాలు, వినియోగం వంటి అక్రమ కార్యకలాపాలను ఏ విధంగానూ సహించబోము. ఇలాంటి కార్యకలాపాలలో పాల్గొనే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవటం జరుగుతుంది. సమాజ భవిష్యత్తును నాశనం చేసే మత్తు పదార్థాలను నిర్మూలించడమే పోలీసుల లక్ష్యం. ప్రకాశం జిల్లా పోలీసులు ఇలాంటి ప్రత్యేక ఆపరేషన్లు నిరంతరం కొనసాగిస్తూ, ప్రజల సహకారంతో మత్తు పదార్థాల రవాణా, (తరువాయి 4లో...)

## ఒంగోలు పాత మార్కెట్‌లో నిర్మించే జి4 షాపింగ్ కాంప్లెక్స్‌లలో ఎస్సీ, ఎస్టీలకు 20 శాతం షాపులు కేటాయించాలి

**మున్సిపల్ తీర్మానం సవరణ చేసి ఎస్సీ, ఎస్టీలకు 20 శాతం షాపులు కేటాయించాలి**

**జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణకు వినతి పత్రాన్ని అందించిన సుజన్ మాదిగ**



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 27)**

ఒంగోలు పాత మార్కెట్ ఆవరణలో జి బి4 షాపింగ్ కాంప్లెక్స్ ను నిర్మించేందుకు, ఒంగోలు నగరపాలక సంస్థ కౌన్సిల్ తీర్మానం చేసింది. ఆ షాపింగ్ కాంప్లెక్స్ లలో ఎస్సీ, ఎస్టీ, సెల్ఫ్ హెల్ప్ గ్రూపు మహిళలకు 20 శాతం షాపులు కేటాయించాలని, మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము సుజన్ మాదిగ కోరారు. శనివారం ప్రకాశం భవనంలోని జిల్లా జాయింట్ కలెక్టర్ రోనంకి గోపాలకృష్ణ కలిసి వినతి పత్రాన్ని అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఒంగోలు టౌన్ సర్వే నెంబర్ 77లో 0.83 సెంట్ల ఖాళీ స్థలంలో, నిర్మించే షాపింగ్ కాంప్లెక్స్ 110 షాపులు నిర్మించేందుకు మున్సిపల్ తీర్మానం జరిగిందని, దీనిలో ఆ పరిసర ప్రాంతాల్లో పాత మార్కెట్ ని నమ్ముకొని ఎస్సీ, ఎస్టీ , నిరుపేద సెల్ఫ్ హెల్ప్ గ్రూపులో ఉన్న మహిళలు, చిరువ్యాపారాలు చేసుకుంటూ జీవనం కొనసాగించారని, నూతనంగా నిర్మించే కాంప్లెక్స్ లలో రిజల్యూషన్ నెంబర్ 380 ద్వారా నూతనంగా 110 షాపులు నిర్మించేందుకు, ఈనెల 17వ తేదీన టెండర్ల సమయం తక్కువ రోజులు ఇచ్చి, హడావుడిగా మున్సిపల్ తీర్మానం జరిగిందని దీనిలో ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్ అంశాన్ని చేర్చకుండా తీర్మానం చేయటం సహేతుకం కాదని,జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్ షిప్ ,పిపిపి పద్ధతి నిర్మించే షాపింగ్ కాంప్లెక్స్ లో,ఆయా వర్గాలకు 20% షాపులు కేటాయించేలా మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ జీవోలు ఉన్నప్పటికీ, వాటిని పాలకవర్గం అమలు చేయకపోవడం ఎస్సీ ,ఎస్టీ వర్గాల పట్ల చిన్నచూపు చూపిస్తున్నారని అర్థమవుతుందన్నారు. అలా జరగకుండా నగరపాలక సంస్థ కమిషనర్ కు మున్సిపల్ జీ.ఓ.ల ప్రకారం కొత్తగా జి 4 ద్వారా నిర్మించే షాపింగ్ కాంప్లెక్స్ లలో ఎస్సీ ,ఎస్టీ సెల్ఫ్ హెల్ప్ గ్రూపులకు తప్పనిసరిగా, 20% షాపులు కేటాయించేలా చర్యలు చేపట్టాలని, జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ మాట్లాడుతూ తప్పనిసరిగా షాపింగ్ కాంప్లెక్స్ లలో ఎస్సీ, ఎస్టీలకు అవకాశాన్ని కల్పించేలా చర్యలు చేపడతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎంసి ట్రేడ్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గద్దె త్యాగరాజు, ఎంఎస్పిఎస్ నాయకులు పట్రా బంగారం, ఒంగోలు నగర యాదవ జేఏసీ అధ్యక్షులు డి అప్పారావు, ఎంఎస్పిఎస్ బాపట్ల జిల్లా అధ్యక్షులు తేళ్ల జయరాజ్, కత్తి శేషారావు, తదితరులు పాల్గొన్నారు.

## మార్కాపురం సమస్యల పై సీఎంకు వివరించిన ఎమ్మెల్యే కందుల



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, సెప్టెంబర్ 27)**

మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో మార్కాపురం పట్టణంలోని ఇందిరమ్మ ఫేజ్ -1, ఇందిరమ్మ ఫేజ్ -2, గృహాల మౌలిక వసతులపై, ముస్లిం మైనార్టీలకు సంబంధించిన షాదీ ఖానా గురించి అసెంబ్లీలో వివరించారు. ఈ సందర్భంగా అసెంబ్లీలో మాట్లాడుతూ ఇందిరమ్మ ఫేస్-1 భాగంగా 2006 -07 సంవత్సరలో 1384 గృహాలు,2008-2009 సంవత్సరంలో ఇందిరమ్మ ఫేజ్-2 లో 880 గృహాలు మొత్తంగా ఈ 2229 గృహాలకు కనీస మౌలిక సదుపాయాలైన డ్రైనేజీ తాగునీరు , కరెంటు తదితర అవసరాలు ఇప్పటికీ లేవని సీఎం నారా చంద్రబాబునాయుడుకు ఆరోజు మహిళ దినోత్సవం సందర్భంగా మార్కాపురం విచ్చేసిన రోజున సీఎంకు దీని పై వివరించటం జరిగిందని, త్వరలోనే సంబంధిత మంత్రి దీన్ని పూర్తి చేస్తారని ఆశిస్తున్నామన్నారు. అనంతరం 2013వ సంవత్సరంలో మాజీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్‌రెడ్డి, మార్కాపురం పట్టణంలోని కంభం బస్టాండ్ వద్ద షాదిఖానాకు శంకుస్థాపన చేశారని, అనంతరం గత వైసీపీ ప్రభుత్వంలో ఏదో తూతూ మంత్రంగా చేసారన్నారు.

# ధనలక్ష్మి అలంకరణలో వాసవీ అమ్మవారు





## బాపట్ల గోల్డెన్ సాండ్ రిసార్ట్‌ను వర్చువల్ గా ప్రారంభించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

విజయవాడ కార్యక్రమంలో బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ పాల్గొనగా బాపట్ల మండలం పాండురంగపురం గ్రామ సమీపంలోని బాపట్ల గోల్డెన్ సాండ్ రిసార్ట్ నందు బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే నరేంద్ర వర్మ, డిఆర్ఓ, జాయింట్ కలెక్టర్ గంగాధర్ గౌడ్, ఆర్డీఓ పి గ్లోరియా, తహశీల్దార్ సలీమా, తదితరులు పాల్గొన్నారు.





## అమెరికా టారిఫ్ పెంపు నిర్ణయం భారత్‌కు పెద్దగా నష్టం ఉండదు

**అమెరికా మార్కెట్‌లో భారత ఔషధాలే కీలకం**

**డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి**



**(షణ్ముఖ వెలుగు, హైదరాబాద్, సెప్టెంబర్ 27)**

అమెరికా ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన దిగుమతులపై టారిఫ్ పెంపు నిర్ణయం ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీసుకున్న ఈ చర్యపై పలు దేశాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో భారతదేశం మీద దాని ప్రభావం గురించి ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. అయితే ఈ నిర్ణయం వల్ల భారతదేశానికి పెద్దగా నష్టం కలగదని ప్రముఖ రసాయన శాస్త్రవేత్త, ఎస్ఆర్సి లేబరేటరీస్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి స్పష్టం చేశారు. డాక్టర్ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ, భారతదేశం నుంచి అమెరికాకు ప్రధానంగా జనరిక్ ఔషధాలే ఎగుమతి అవుతున్నాయి. అమెరికా ఆరోగ్య వ్యవస్థలో ఈ ఔషధాల ప్రాధాన్యత ఎంతో ఎక్కువ. అమెరికా మార్కెట్‌లో ప్రస్తుతం వినియోగంలో ఉన్న జనరిక్ మందులలో సుమారు 90 శాతం మందులు భారతీయ కంపెనీలే తయారుచేస్తున్నాయి. కాబట్టి ఈ ఉత్పత్తులపై టారిఫ్ పెంపు చేసినా, వాటి ధరలు పెరగడం వల్ల చివరికి అమెరికా ప్రజల మీదే భారం పడుతుంది.. అందువల్ల అమెరికా ప్రభుత్వం ఇలాంటి నిర్ణయాన్ని అమలు చేయడంలో జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుందని అన్నారు. అంతేకాదు క్యాన్సర్ వంటి దీర్ఘకాలిక ప్రాణాంతక వ్యాధులకు వాడే లైఫ్ సేవింగ్ మందులపై కూడా విపరీతమైన టారిఫ్ విధించడం వలన అమెరికా ప్రజలపై తీవ్ర ఆర్థిక భారం పడుతుందని.. ఇది అమెరికా ప్రభుత్వంపై ప్రజల తిరుగుబాటుకు కారణం అవుతుందని కూడా అన్నారు.. అదేవిధంగా చైనా నుంచి దిగుమతి అయ్యే కొన్ని క్రిటికల్ రా మెటీరియల్స్ మరియు యాక్టివ్ ఫార్మాస్యూటికల్ ఇంగ్రిడియంట్స్ పై టారిఫ్ పెంపు నిర్ణయం అమల్లోకి వస్తే, అది చైనాకు చెందిన కంపెనీలకు తీవ్రమైన భారం అవుతుంది. ఇది భారతీయ కంపెనీలకు ఒక విధంగా అవకాశాల ద్వారాన్ని తెరిచినట్టవుతుందని అన్నారు. భారత్‌లో దేశీయ ఉత్పత్తిని పెంచి, అంతర్జాతీయ మార్కెట్‌లో మరింత శక్తివంతంగా నిలబడే అవకాశం లభిస్తుంది అభిప్రాయపడ్డారు. భారతదేశం ప్రపంచానికి 'ఫార్మసీ ఆఫ్ ది వరల్డ్'గా పేరుగాంచింది. తక్కువ ధరలో, అధిక నాణ్యతతో ఔషధాలను సరఫరా చేస్తోంది. అమెరికా, యూరప్, ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాల్లో భారత ఔషధాలకు విస్తృత స్థాయి డిమాండ్ ఉంది. అందువల్ల ఈ విధమైన టారిఫ్ నిర్ణయాలు తాత్కాలికంగా చర్చనీయాంశాలుగా మారినా, దీర్ఘకాలంలో భారత ఫార్మా రంగాన్ని ప్రభావితం చేసే అవకాశం చాలా తక్కువ, ఇలాంటి పరిస్థితుల్లో భారత ప్రభుత్వం స్థానిక ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడంపై, రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ లో పెట్టుబడులు పెంచడంపై దృష్టి పెట్టాలి. ఇది భవిష్యత్తులో భారత ఫార్మా పరిశ్రమకు మరింత స్థిరత్వాన్ని, పోటీ శక్తిని అందిస్తుంది అని తెలిపారు. అంతర్జాతీయ ఆర్థిక విశ్లేషకులు కూడా ఈ విషయంలో సమాన అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అమెరికా జనాభా ఆరోగ్య అవసరాలు ప్రధానంగా భారత ఔషధాలపైనే ఆధారపడుతున్నందున, భారత్‌పై తీవ్రంగా టారిఫ్ పెంపు విధించే అవకాశం తక్కువగా ఉందని డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు.

## వైసీపీలో వర్గపోరు - కోరం కు కష్టాలు

హాజరవుతామని ఎంపిపికి తెలిపినట్లు సమాచారం. ఎంపిపి సైతం బెంగుళూరులో వ్యాపారాలు చేస్తుండగా జడ్పీటిసి సభ్యులు పూనేలో ఉంటుండగా పెదగోగులపల్లి, చెన్నపునాయునిపల్లి, రేకులచలక ఎంపిటిసిలు బెంగుళూరులో ఉంటున్నారు. కోవిలంపాడు, ఉప్పలపాడు, సిఎస్‌పురం ఎంపిటిసిలు హైదరాదాబ్‌లో వ్యాపారాలు చేసుకుంటున్నారు. కొందరు ఎంపిటిసిలు సమావేశానికి రావడానికి కూడా ఇష్టపడడం లేదనే విమర్శలున్నాయి. ఇదిలా ఉండగా ఎలాగైనా కోరం చేసుకుని మండల పరిషత్ నిధులతో పనులు చేయాలని ఎంపిపి తహతహలాడుతున్నారు. ఎంపిపి వెంకటేశ్వర్లు ఎంపిటిసి సభ్యులకు స్వయంగా ఫోన్‌లు చేసి ఆదివారం సమావేశానికి తప్పక హాజరు కావాలని అభ్యర్థించినట్లు సమాచారం. 3వ సారి అయినా మండల పరిషత్ సమావేశం కోరం అయ్యేందుకు సభ్యులు హాజరవుతారో లేదో వేచి చూడాల్సి ఉంది. కాగా టిడిపి ఏకైక ఎంపిటిసి సభ్యులు వెంకటేశ్వర్లు మాత్రం మండలపరిషత్ కార్యాలయానికి వచ్చినా కూడా సమావేశానికి హాజరు కాకపోవడం గమనార్హం. వైసీపీలోని వర్గపోరు పై వైసీపీ అధిష్టానం దృష్టి పెట్టి పార్టీ నష్టపోకుండా చూడాలని ఆ పార్టీ కార్యకర్తలు కోరుతున్నారు.

## రైలులో 9 కిలోల గంజాయి స్వాధీనం

విక్రయాలను పూర్తిగా అరికట్టే దిశగా కృషి చేస్తున్నారు. పోలీసులు చేపడుతున్న చర్యలు సమాజంలో అవగాహన పెంచడంతో పాటు, యువతలో మత్తు పదార్థాలపై వ్యతిరేక భావనను కలిగించడానికి ఉపయోగపడుతున్నాయి. గంజాయి, మాదకద్రవ్యాల సమాచారం ఉంటే వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1972, డయల్ 112, లేదా పోలీస్ వాట్సాప్ నంబర్ 9121102266 కు తెలియజేయవచ్చు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని పోలీసులు తెలిపారు. ఈ తనిఖీలో మహిళా పోలీస్ స్టేషన్ సిఐ సుధాకర్, ఎస్ఐలు శ్రీకాంత్, శివ రామయ్య, ఈగల్ టీం, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా ఉత్తమ అవార్డు అందుకున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

శనివారం రాత్రి విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ప్రపంచ పర్యాటక దినోత్సవ కార్యక్రమంలో భాగంగా గతంలో అనంతపురం జిల్లా కలెక్టర్ గా విధులు నిర్వహించే సమయంలో పర్యాటకశాఖ అభివృద్ధి పై ప్రత్యేకంగా పబ్లిసిటీ పై ప్రతిభ కనపరిచినందుకు గాను ఉత్తమ జిల్లా కలెక్టర్‌గా డాక్టర్ వి వినోద్ కుమార్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఉత్తమ అవార్డును అందుకున్నారు.

## రైతులు మునగ పంటలు సాగు చేసుకోవాలి

**డీఆర్‌డీఏ వెలుగు పీడీ టి నారాయణ**



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, సెప్టెంబర్ 27)**

రైతులు మునగ పంటలు సాగు చేసుకోవాలని డీఆర్ డీఏ వెలుగు పీడీ టి. నారాయణ రైతులకు సూచించారు. ప్రకాశం జిల్లా మార్కాపురం లోని డ్వాక్రా బజార్ లో మునగ సాగుపై రైతులకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాణిజ్య పంటలు, పొగాకు తదితర పంటల సాగుతో రైతులను తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. అలాంటి తరుణంలో మునగ సాగుకు రాష్ట్రం ప్రభుత్వం రాయితీ కూడా ఇస్తుందన్నారు. ఒక ఎకరాకు రెండేళ్లకు 1.60 లక్షలు అందిస్తుందన్నారు. రైతులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో డీపీఎం దానం, ఏపీఎం ఎల్‌హెచ్ నారాయణ, డ్వామా ప్లాంట్ మేనేజర్ శ్రీనివాస్,ఏపీవో, ఏపీఎం పిచ్చయ్య, ఉద్యానవన శాఖ అధికారి రమేష్, సీసీ లు, రైతులు తదితరులు పాల్గొన్నారు

## జిల్లాలో పర్యాటకాభివృద్ధిలో భాగస్వామ్యం అయ్యే సంస్థలకు అన్ని రకాల మౌలిక సదుపాయాలు

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్





(షణ్ముఖ వెలుగు, బాపట్ల, సెప్టెంబర్ 27)
జిల్లాలో పర్యాటకాభివృద్ధిలో భాగస్వామ్యం అయ్యే సంస్థలకు అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. శనివారం స్థానిక కలెక్టరేట్‌లోని మిని వీడియో కాన్ఫరెన్స్ హల్ నందు పర్యాటకశాఖ అధికారులు, హౌస్ బోట్స్, కృయిజ్ అభివృద్ధి, హౌస్ బోట్స్ బిల్డర్లు, ఆపరేటర్లతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పర్యాటకాభివృద్ధిలో భాగస్వామ్యం అయ్యే సంస్థలకు జిల్లా యంత్రాంగం అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. కృష్ణా నది తీరం ప్రకృతి సౌందర్యం, సముద్రతీరం, కృష్ణానది బ్యాక్ వాటర్, మడ అడవులు పర్యాటకులను ఎంతగానో ఆకర్షిస్తాయని ఆయన తెలిపారు. సూర్యలంక నుండి నిజాంపట్నం వరకు ఈ ప్రాంతం కృయిజ్,హౌస్ బోట్స్ కార్యకలాపాలకు అనువుగా ఉంటాయని తెలిపారు. ఈ మేరకు ప్రతిపాదన అందజేస్తే తగిన సహకారం అందిస్తామని అన్నారు. జిల్లాలో పర్యాటక అభివృద్ధికి మరింత ఉత్సాహం సంతరించుకుంటుందని, అంతర్జాతీయ స్థాయిలో సందర్శకులను ఆకర్షించేలా సూర్య లంక బీచ్ కి సంబంధించి ప్రణాళికలు సిద్ధం చేయాలని పర్యాటక శాఖ అధికారుల కు కలెక్టర్ సూచించారు. బాపట్ల - సూర్యలంక హౌస్ బోట్స్ సర్వే పాల్గొనే వారి వివరాల బి.అశ్విని బాలు, మార్కెటింగ్ అసోసియేట్ డైరెక్టర్, (హమూర్ మెరైన్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్), ముంబై దినేష్ కుమార్, డైరెక్టర్, (హమూర్ మెరైన్ సొల్యూషన్స్ ప్రైవేట్లిమిటెడ్), ముంబై.ముత్తు కృష్ణ, రీజనల్ హెడ్,( తమర లైసెన్స్ అనుభవం), బెంగళూరు. టామీ జోసెఫ్, ది బోట్ క్లబ్,( ఎర్టిస్ రివర్ , కంట్రీ టూర్స్ ), అల్లెప్పి, డాక్టర్ సుధాకరన్ జీవన్,( సముద్ర ఫిష్ యాడ్ ప్రవేట్ లిమిటెడ్ ), ఆరూర్, కేరళ చిరియాన్ జెకర్యా,( సరస్సులు, గూమ్స్ హౌస్ బోట్),అల్లెప్పి, కేరళ.జోబిన్ జోసెఫ్, భాగస్వామి,(స్పైస్ రూట్స్ - లగ్జరీ క్రయిసెస్), అల్లెప్పి, అలెక్స్ జార్జ్, భాగస్వామి,( ఎవర్ గ్రీన్ హౌస్ బోట్ ), పల్ల తురుతి, అల్లెప్పి. వి. రమేష్, సీ.ఇ.ఓ. (మైకా గ్రూప్, గ్రాండియ ర్ మెరైన్ ఇంటర్నేషనల్), హైదరాబాద్. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక శాఖ జిఎం నాంచారయ్య, ఇతర రాష్ట్రాలకు చెందిన హౌస్ బోట్స్ బిల్డర్లు, ఆపరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

## అభిమానుల మనోభావాలు ఇబ్బంది పడకుండా చూడాలి

### ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ప్రకాశం జిల్లా మెగా అభిమాని రావూరి బుజ్జి లేఖ



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 27)
హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అన్నయ చిరంజీవి గురించి వ్యంగంగా మాట్లాడిన మాటలు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న చిరంజీవి అభిమానులను ఎంతో బాధించింది. అదే సందర్భంలో అన్నయ్య చిరంజీవిని ఎన్నోసార్లు ఎంతోమంది అవమాన కరంగా మాట్లాడిన, అలాగే బాలకృష్ణ గతంలో కొన్ని సినిమాలలో కూడా మెగా ఫ్యామిలీ మీద వాడిన పదజాలాలు అప్పట్లో మమల్ని బాధించింది. ఎన్నిసార్లు అన్నయ్యని అవమానిస్తున్న కూడా మేము ఏ రోజు స్పందించ లేదు. ఎందుకంటే మా అన్నయ్య మాకు నేర్పించిన గౌరవప్రదమైన విధివిధానాలు అలాంటివి కాబట్టి. కానీ అసెంబ్లీ సాక్షిగా ఆయనకి సంబంధం లేని విషయాన్ని అక్కడ లేవనెత్తి,ఆయన్ని అవమానించాల్సిన అవసరం లేదు. కానీ అవమానించారు ఇది చరిత్రలో నిలిచిపోయే రోజు ,మెగా అభిమానులుగా చిరంజీవి గారితో సహా మేమందరం బాధపడిన రోజు అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అంటే మాకు ఎంతో గౌరవం తెలుగు రాష్ట్రాలు ఈరోజు అభివృద్ధి పదంలో నడుస్తున్నాయి అంటే దానికి కారణం మీరే కాబట్టి. మెగా అభిమానులుగా మేము కోరుకునేది ఒక్కటే సార్ ఇలాంటి సంఘటనలు ఆగాలి అంటే భవిష్యత్తులో కూడా ఎదురవకుండా ఉండాలి అంటే మీరు కఠినంగా ఒక నిర్ణయం తీసుకోవాలి. జనసేన ,బిజెపి ,తెలుగుదేశం పార్టీ రాజకీయలలో ఒక కూటమిగా ఏర్పడి ఆంధ్రప్రదేశ్లో 2024లో జరిగిన ఎన్నికల్లో ఘన విజయం సాధించాయి. ఈ ఒకటిన్నర సంవత్సర కాలంలో మీతో పాటు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కూడా చాలా కష్టపడుతున్నారు. అలాగే మెగాఫ్యామిలీ అభిమానులుగా మా వంతు పని మేమూ చేస్తు ఉన్నాం, కాబట్టి ఇలాంటి సున్నితమైన విషయాలు పెద్దవి గాక, ఎవరి మనోభావాలకు ఇబ్బంది కలగకుండా చూడాలని మిమ్మల్ని కోరుకుంటున్నామన్నారు. పవన్ కళ్యాణ్ చెప్పినట్టు మనమందరం కలిసి ఇంకో 15 సంవత్సరాల రాజకీయ ప్రయాణం చేయాల్సిన అవసరం ఉంది. కాబట్టి ఇలాంటి విషయాలు మరలా పునరావృతం కాకుండా మీరే ఒక నిర్ణయం తీసుకుని ప్రపంచ వ్యాప్తంగా ఉన్న మా మెగా ఫ్యామిలీ అభిమానుల మనోభావాలకి ఇబ్బంది కలగకుండా చూడాలని కోరుకుంటున్నామని ప్రకాశం జిల్లా మెగా అభిమాని రావూరి బుజ్జి సీఎం చంద్రబాబుకు వివరిస్తూ లేఖ రాసారు.

## ఘనంగా తోట సుధాకర్ ప్రసాద్ వర్ధంతి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టంబర్ 27)
తోట సుధాకర్ ప్రసాద్ 24వ వర్ధంతి సందర్భంగా శనివారం ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ ప్రకాశం జిల్లా శాఖ తరపున స్థానిక రెవిన్యూ భవన్ నందు సుధాకర్ ప్రసాద్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పిన్నిక మధుసూదన్ రావు, కలెక్టరేట్ అధ్యక్షులు బి సత్యసాయి శ్రీనివాస్, ఏపీ జేఏసీ అమరావతి ఉమెన్ వింగ్ జిల్లా అధ్యక్షురాలు జయలక్ష్మి, రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా కోశాధికారి ఊతకోలు శ్రీనివాసరావు, జిల్లా ఈసీ మెంబర్ ప్రశాంత్, రెవెన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మధుసూదన్‌రావు మాట్లాడుతూ తోట సుధాకర ప్రసాద్ ఆశయాలను కొనసాగిస్తామన్నారు. వారు ఉద్యోగుల కోసం అహర్నిశలు పోరాటం చేసి ఉద్యోగుల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు.






## ఈదా విజయ్ ఇంటి స్థలాన్ని కబ్జా చేసేందుకు ప్రయత్నించే వారిపై చర్యలు తీసుకోవాలి

### దళిత హక్కుల పోరాట సంఘం నిరసన



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 27)
ఒంగోలు నగరంలోని నెహ్రూ నగర్‌లో నివాసం ఉంటున్న ఈదా విజయ్ ఇంటి స్థలాన్ని కబ్జా చేసేందుకు ప్రయత్నించే వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ దళిత హక్కుల పోరాట సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద నిరసన తెలిపారు. బాధిత కుటుంబ సభ్యులు, పోరాట సంఘం నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దళిత హక్కుల పోరాట సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చప్పిడి రవిశంకర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన డీకే పట్టాలో ఇరవై ఏళ్ల నుండి వారు నివాసం ఉంటున్నట్లు తెలిపారు. ఇంటి పన్ను, నీటి పన్ను, కరెంట్ బిల్లు చెల్లిస్తున్నట్లు చెప్పారు. విజయ్ కుటుంబాన్ని ఇబ్బందులకు గుర్తుచేస్తున్న టిడిపి నాయకులు శ్రీను, టౌన్ ప్లానింగ్ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సంఘం నాయకులు జయకుమార్, జిలానీ, సంపత్ కుమార్, ఏసు దాసు తదితరులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా రెవెన్యూ అధికారి చినఓబులేసును కలిసి వినతి పత్రం సమర్పించారు.

## బాలకృష్ణ బహిరంగ క్షమాపణ చెప్పాలి

### లేకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుంది

### జిల్లా సోషల్ మీడియా అధ్యక్షులు వెన్న శివకృష్ణారెడ్డి



(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, సెప్టెంబర్ 27)
హిందూపురం నియోజకవర్గం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ నిన్న అసెంబ్లీలో మా నాయకుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి గురించి సైకో గాడు అని మాట్లాడటం సభ్య సమావేశానికి సిగ్గుచేటు అని సోషల్ మీడియా జిల్లా అధ్యక్షులు వెన్నా శివకృష్ణారెడ్డి ధ్వజమెత్తారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ అయ్యా బాలయ్య గారు తెలుగుజాతిని దేశంలో వినిపించేలాగా చేసిన మహానుభావుడు నందమూరి తారక రామారావు గారి కడుపున పుట్టి ఇంత నీచ సంస్కృతికి దిగజారుతావని అనుకోలేదు. మీకు కేంద్ర ప్రభుత్వం ఏ విధంగా పద్మభూషణ్ అవార్డును ప్రకటించిందో అర్థం కావట్లేదు మన దేశంలో మెంటల్ సర్టిఫికేట్ ఉన్న వ్యక్తి కూడా పద్మభూషణ్ ఇస్తారేమో మీ మానసిక పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్టు మీరు ప్రవర్తిస్తున్నారు. మీరు చేసిన వ్యాఖ్యలు మీ నియోజకవర్గ ప్రజలు కూడా తలదించుకునేలాగా సిగ్గుపడేలాగా ఉన్నవి. మీకు మంత్రి పదవి కూడా అనర్హులు. ఎందుకంటే మీరు అసమర్థులని మానసిక రోగులు అని బావ గుర్తించారు. మిమ్మల్ని ఎలా తప్పించాలని మీ బావ చూస్తున్నారు. వెన్నుపోటుతోనా, గన్నుపోటుతోనా అని మీలాంటి మానసిక రోగులు ఇంకొకసారి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే రాష్ట్ర ప్రజలు మిమ్మల్ని ఎక్కడ తిరగనివ్వరు. మీరు అసెంబ్లీలో కనిపించిన తీరు మందు తాగి వచ్చి తలపై కళ్ళజోళ్ళు పెట్టడం చొక్కా గుండీలు లేకుండా కనీసం స్పీకర్ అని గౌరవ ఇవ్వకుండా సంబోధించడం సినిమా షూటింగ్‌కి వచ్చినట్టు ఉండడం ప్రజలందరూ గమనించారు. మీ మానసిక స్థితి మెరుగుపడాలని దేవుణ్ణి ప్రార్థిస్తున్నాం. మీ మానసిక రుగ్మతకు మా నాయకుడు ఉచితంగా ఎర్రగడ్డ వంటి హాస్పిటల్‌లో చికిత్స చేయిస్తారు. మీరు మా నాయకుడిని అడిగి చూడండి. ఇంకోసారి మా నాయకుడి జోలికి రావద్దని హెచ్చరిస్తున్నామన్నారు.

## రాష్ట్రంలో అప్రజాస్వామ్యక ఎమర్జెన్సీ పాలన ప్రశ్నించే గొంతులను నొక్కిస్తున్నారు



### ఇచ్చిన హామీలను నెరవేర్చటంలో కూటమి ప్రభుత్వం విఫలం
### కార్యకర్తలకు, బాధితులకు అండగా వైసిపి డిజిటల్ డైరీ
### జగన్ 2.0 లో బాధితులకు న్యాయం జరుగుతుంది
### వైసిపి డిజిటల్ డైరీని ఆవిష్కరించిన వైసీపీ నేతలు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 27)
రాష్ట్రంలో అప్రజాస్వామ్యక ఎమర్జెన్సీ పాలన సాగుతుందని వైసిపి ఒంగోలు నియోజకవర్గ ఇన్చార్జ్ చుండూరి రవిబాబు ధ్వజమెత్తారు. స్థానిక వైసీపీ జిల్లా కార్యాలయంలో శనివారం వైసిపి డిజిటల్ డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చుండూరి రవిబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో పోలీసు రాజ్యం నడుస్తుంది అన్నారు. ప్రశ్నించే గొంతుకులపై ఉక్కు పాదం మోపుతున్నాడన్నారు. వాక్ స్వాతంత్రపు హక్కును కాల రాస్తున్నారన్నారు. వైసీపీ కార్యకర్తలే టార్గెట్ గా పోలీసులు కేసులు బనాయిస్తున్నారని, సోషల్ మీడియాలో సామాన్య ప్రజలు తమ అభిప్రాయాన్ని పంచుకున్న కేసులు బనాయిస్తున్నారని, వ్యక్తిగత అభిప్రాయాన్ని కూడా పంచుకునే స్వేచ్ఛ రాష్ట్రంలో లేదని విమర్శించారు. రాష్ట్రంలో ఇబ్బందులు పడుతున్న వైసీపీ కార్యకర్తలకు, బాధిత ప్రజలకు జగన్ ప్రవేశపెట్టిన వైసిపి డిజిటల్ డైరీ అండగా నిలుస్తుంది అన్నారు. బాధితులు తమ బాధలను డిజిటల్ డైరీలో లాగిన్ అయి పంచుకోవాలన్నారు. జగన్ 2.0 పాలనలో డిజిటల్ డైలీ లో నమోదైన ప్రతి ఒక్క బాధితుడి సమస్యను ప్రత్యేక కమిటీ వేసి పరిష్కరిస్తామన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చటంలో విఫలమైందన్నారు. తమను ప్రశ్నించే వారిపై కేసులు బనాయిస్తూ, తమ తప్పిదాలను తప్పిపుచ్చుకుంటున్నారన్నారు. ఇప్పటికైనా ఇచ్చిన హామీలను నిర్మించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేయాలని, లేనిపక్షంలో ప్రజలే తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. కార్యక్రమంలో వైసిపి ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గం పరిశీలకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి, మాజీ ఎమ్మెల్యే కస్తూర్తి ఆదెన్న, వై. వెంకటేశ్వరరావు, కటారి శంకర్, బొట్ల సుబ్బారావు, దాసరి కరుణాకర్, రొండా అంజిరెడ్డి, దేవరపల్లి అంజిరెడ్డి, పాలడుగు రాజీవ్, వేముల శ్రీకాంత్, పులుసు సురేష్, పిగిలి శ్రీనివాసులు సురేందర్ రెడ్డి, కోణం గౌతం, తదితరులు పాల్గొన్నారు.

## క్విన్ కళాశాలలో ఉత్సాహంగా దసరా సంబరాలు

### అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

### విద్యార్థులకు బహుమతి ప్రదానం







**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 27)**

ఒంగోలులోని క్విన్ ఇంజనీరింగ్ కళాశాలలో దసరా సంబరాలు శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ప్రత్యేక అలంకరణ చేసి అమ్మవారిని తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు అందరినీ అలరించాయి. క్లాసికల్, ఫోక్ , వెస్టన్ పాటలకు విద్యార్థులంతా ఆడిపాడారు. దసరా సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన నవదుర్గల ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. దసర సందర్భంగా విద్యార్థులకు ముగ్గులు, ఆర్ట్, పెయింటింగ్, మెహందీ తదితర పోటీలు నిర్వహించారు. వాటిలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా బహుమతులు సాధించిన విద్యార్థులకు విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ నిడమానూరి శ్రీగాయత్రి అభినందనలు తెలియజేశారు. విద్యార్థులకు, తల్లిదండ్రులకు కళాశాల యాజమాన్యం దసరా శుభాకాంక్షలు తెలియజేసింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై.వి. హనుమంతరావు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని కల్చరల్స్ డీన్ డాక్టర్ నవనీతకృష్ణ పర్యవేక్షించారు.

## శ్రీ మహాలక్ష్మి దేవి దేవస్థానంలో 6వ రోజు ధనలక్ష్మి అలంకారంలో అమ్మవారు



**(షణ్ముఖ వెలుగు, బద్వేల్, సెప్టెంబర్ 27)**

బద్వేల్ పట్టణంలోని స్థానిక పోరుమామిళ్ల రోడ్డులో ఉన్నటువంటి శ్రీ మహాలక్ష్మిదేవి శరన్నవరాత్ర మహోత్సవాలలో భాగంగా ఆరవ రోజు ధనలక్ష్మి దేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు




దర్శనం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ పివిఎస్ ప్రసాద్, సెక్రెటరీ కొలిశెట్టి ఆదినారాయణ (రమేష్), ట్రెజరర్ చీదర్ల వెంకటసుబ్బయ్య, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో తెల్లవారుజాము నుండి మూల విరాట్ కు పంచామృతభిషేకం, వివిధ రకాల విశ్లేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శనివారం ఉభయకర్తలుగా శ్రీపతి రాజు గారి కృష్ణమూర్తి శ్రేష్టి అండ్ సన్స్, వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పత్తి శ్రీనివాసరావు, మాలేపాటి వెంకటసుబ్బయ్య, తుమ్మలపెంట సురేష్ బాబు, తుమ్మలపెంట సుధాకర్, సుంకు సుధాకర్, మాలేపాటి సురేష్ కుమార్, కొప్పరపు వెంకటరమణ, కొలిశెట్టి శివప్రసాద్, ఉరిమి సురేంద్ర, వల్లంకొండు సత్యనారాయణ, కోటా చెంచు మధుసూదన్, కోట చెంచు శ్రీధర్, కొలిశెట్టి మధుసూదన్‌రావు, ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

# వైద్య విద్య ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

### మెడికల్ కళాశాలలో పి పిపి విధానాన్ని విరమించుకోవాలి

### ప్రభుత్వ రంగంలోని విద్యా, వైద్యం కొనసాగాలి

### వైసిపి లీగల్ సెల్ నాయకుల డిమాండ్ - జెసికి వినతి పత్రం



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 27)**

వైద్య విద్యను ప్రైవేటుకు అప్పగించే నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని వైసిపి లీగల్ సెల్ నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వైసీపీ అధినేత వైయస్ జగన్ పిలుపుమేరకు ఒంగోలులో వైసీపీ లీడర్ సెల్ ఆధ్వర్యంలో విద్యను ప్రైవేటీకరణను నిరసిస్తూ ర్యాలీ నిర్వహించి, జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా లీగల్ సెల్ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యా వైద్యాన్ని ప్రైవేటీకరించటం దుర్మార్గమన్నారు. ఈ రెండు శాఖలు ప్రభుత్వ రంగంలోనే ఉండాలన్నారు. మెడికల్ కళాశాలు ప్రభుత్వమే నిర్మించాలని డిమాండ్ చేశారు. పి పిపి విధానాన్ని వెనక్కి తీసుకోవాలన్నారు. జగన్ ప్రభుత్వ హయాం కాలంలో రాష్ట్రానికి 17 మెడికల్ కళాశాలలు మంజూరయ్యాయి అన్నారు. వాటిని పూర్తి చేయటంలో విఫలమైన కూటమి ప్రభుత్వం ప్రైవేటుకు అప్పగించేందుకు ప్రయత్నిస్తుందని ధ్వజమెత్తారు. ప్రభుత్వం వెంటనే తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో వైసీపీ లీగల్ సెల్ జిల్లా అధ్యక్షులు నగరికంటి శ్రీనివాసరావు, ఒంగోలు నియోజక వర్గ లీగల్ సెల్ అధ్యక్షులు ధర్నాసి హరిబాబు, కొండేపి నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు దారా మాధవరావు, మార్కాపురం నియోజకవర్గం లీగల్ సెల్ అధ్యక్షులు భూపని కాశయ్య, నుండి నల్లమలుపు సుబ్బారెడ్డి, ఎర్రగొండపాలెం లీగల్ సెల్ నియోజకవర్గం అధ్యక్షులు ఎం. సుబ్బారెడ్డి, ఒంగోలు నగర లీగల్ సెల్ ప్రెసిడెంట్ కాకుటూరి సంపత్ కుమార్, సీనియర్ న్యాయవాదులు చావలి రమేష్, బాబురావు, జిల్లా లీగల్ కమిటీ సభ్యులు భీమిరెడ్డి నాగమల్లేశ్వర్ రెడ్డి, రామకృష్ణ, ధర్నాసి రామారావు, వెంకటేశ్వర రెడ్డి, తోట సుధారాణి, ఒంగోల్ నియోజకవర్గ సమాచార హక్కు చట్ట విభాగం అధ్యక్షుడు కే. శేషా రెడ్డి, ఒంగోలు సిటీ గ్రీవెన్స్ సెల్ అధ్యక్షుడు షేక్ హిదయ్యతుల్లా, హనుమంతునిపాడు ఎం.పి.పి, న్యాయవాది గాయం సావిత్రి , పొదిలి న్యాయవాది గాదె సుజాత, మహిళ న్యాయవాదులు,



# హైస్కూల్ విద్యార్థులకు బస్ పాసుల బహూకరణ

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 27)**

కొత్తపట్నం గ్రామంలో విద్యాభివృద్ధి కోసం, విద్యార్థులు బడి మానెయ్యకుండా ప్రతి రోజూ పాఠశాలకు వెళ్ళేలా చూడటం కోసం ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా కొత్తపట్నం హైస్కూల్ విద్యార్థులకు ఉచితంగా ఆర్టీసీ బస్ పాసులను అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఒంగోలు లోని శ్రీరామ్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో జరిగిన కార్యక్రమంలో హాస్పిటల్ డైరెక్టర్లు డాక్టర్ చాపల వంశీ కృష్ణ, డాక్టర్ ?పల శాంత కుమారి ఈ ఉచిత బస్సు పాసులను కొత్తపట్నం హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు బలిశెట్టి శ్రీనివాసరావు గారికి అందజేయడం జరిగింది. ఈ ఉచిత బస్సు పాసుల వలన విద్యార్థులు ప్రతి రోజూ క్షేమంగా, ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఇంటి నుండి స్కూల్ కు తిరిగి స్కూల్ నుండి ఇంటికి రావడానికి అవకాశం ఉంటుంది. తద్వారా పిల్లలు స్కూలు మానెయ్యకుండా ఉండడానికి అవకాశం ఏర్పడుతుంది. హెడ్ మాస్టర్ శ్రీనివాస రావు మాట్లాడుతూ డాక్టర్ చాపల వంశీకృష్ణ దంపతులు పేద ప్రజలకు వైద్య పరంగానే కాకుండా, పేద విద్యార్థులకు నోటు పుస్తకాలు బహుకరించడం, శ్రీరామ్ బాల సంస్కార కేంద్రాల ద్వారా ట్యూషన్లు చెప్పించడం, అలాగే శ్రీరామ్ ఆరోగ్య రక్ష కార్డు ద్వారా పేద విద్యార్థులకు, వారి కుటుంబ సభ్యులకు ఉచితంగావైద్య సేవలు అందించడం అభినందనీయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్కూల్ అధ్యాపకులు, శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ జనరల్ మేనేజర్ డాక్టర్ కొప్పోలు సౌమిత్ర పల్లవ్, మార్కెటింగ్ మేనేజర్ షేక్ ఖాసిం సైదా పాల్గొన్నారు.






# 6వ రోజు ఈశ్వరి దేవి ఆలయంలో లలితా దేవి అలంకారంలో అమ్మవారు

**(షణ్ముఖ వెలుగు, బద్వేల్, సెప్టెంబర్ 27)**

బద్వేలు మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ జగన్మాత ఈశ్వరి దేవి ఆశ్రమం. మైదుకూరు రోడ్డు బద్వేలు నందు శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా అమ్మవారు శ్రీ లలితాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చింది. శ్రీ ఈశ్వరి దేవి ఆశ్రమ పీఠాధిపతులు శ్రీ సుబ్బరాయుడు స్వాముల వారి ఆధ్వర్యంలో ఉదయం నుండే గణపతి పూజ, కుంకుమార్చన పూజ, పంచామృతాభిషేకం, నవగ్రహ శాంతి పూజ, నవరాత్రి హోమాలు, శ్రీ లలితా దేవికి అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించడం జరిగింది. భక్తులు ఉదయం నుండే అమ్మవారిని దర్శించుకుని పూజా కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు తీసుకుని, ఆశ్రమ కార్యక్రమ కార్యకర్తలైనటువంటి కమ్మర వెంకట రాజేష్, గోవిందిన్నే చిన్న బ్రహ్మయ్యచారి, సివి నాగేశ్వరరావు, ఇతర కమిటీ సభ్యులు, మహిళా మండలి సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాట్లు జరిగినవి. ఈ రోజు జగన్మాత లలితాదేవికి ప్రత్యేక ఉభయ దాతలుగా పత్తి నాగేంద్రప్రసాద్, సతీమణి రమాదేవి, భయ్యా శ్రీనివాసులు శ్రేష్టి సతీమణి సుంధర, కుటుంబ సభ్యులు, బాణాల రత్నాచారి సతీమణి లక్ష్మీదేవి, బాణాల వెంకటసుబ్బయ్య సతీమణి మాధురి, భూమిరెడ్డి బాల సిద్ధారెడ్డి సతీమణి వీరలక్ష్మి దేవి, కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిరి. అనంతరం భక్తులందరికీ ఉభయదాతలకు ఆశ్రమంలోనే అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదములు తీసుకొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. అలాగే శనివారం సాయంత్రం ప్రత్యేకంగా అమ్మవారికి పారాయణ కార్యక్రమం, కుంకుమార్చన కార్యక్రమం జరిగింది. అశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అనంతరం భక్తులందరికీ అల్పాహారమును ఏర్పాటు చేశారు.







# 6వ రోజు అష్టలక్ష్మి దేవి అలంకారంతో వాసవి మాత దర్శనం



**(షణ్ముఖ వెలుగు, బద్వేల్, సెప్టెంబర్ 27)**

బద్వేల్ పట్టణంలో స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి శనివారం అష్టలక్ష్మి దేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు.దసరా ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించినట్లు బద్వేల్ ఆర్యవైశ్య వర్ధక సంఘం అధ్యక్షులు కొండపల్లి చిన్న సుబ్బారావు తెలిపారు. 22వ తేదీ నుంచి అక్టోబర్ 3వ తేదీ వరకు దసరా ఉత్సవాలు జరుగునట్లు తెలిపారు భక్తులందరూ అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి కృప పాత్రలు కావాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షుడు కొండపల్లి చిన్న సుబ్బారావు గౌరవాధ్యక్షులు శ్రీ కనమర్లకోటి రామచంద్ర ప్రసాద్, సెక్రెటరీ ఉరిమి శ్రీనివాసులు,వైస్ ప్రెసిడెంట్ శ్రీ మాలపాటి వెంకటేశ్వరరావు, జాయింట్ సెక్రెటరీ, సునీల్ కుమార్, సగళా గోవిందస్వామి, ఉపాధ్యక్షులు జూటూరు నాగరాజు , శ్రీ యాదాల కృష్ణమూర్తి, చలపాటి రవికుమార్, చాట గుండు సత్యనారాయణ ప్రసాద్, దరిళా సుబ్బరాజా, జాయింట్ సెక్రెటరీ చిన్ని నరసింహ ప్రసాద్, చిందుకూరి సుబ్బరాయుడు, బెస్త వేముల సునీల్ కుమార్, సకల రాధాకృష్ణమూర్తి, గుబ్బ వెంకటేశ్వర్లు, కొప్పరపు శ్రీనివాసులు, కులపర్తి వెంకట సుబ్బారావు, తుమ్మలపెంట వెంకటసుబ్బయ్య ఆర్యవైశ్య వర్తక సంఘం కమిటీ సభ్యులు తెలిపారు. తెల్లవారుజాము నుంచి వాసవి మాత అమ్మవారికి వ్రతాలు, హోమాలు, వివిధ రకాల విశేష పూజలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. పలువురు భక్తిశ్రద్ధలతో వాసవి మాత అమ్మవారిని తెల్లవారుజాము నుండి దర్శించుకుని తమ భక్తిని చాటుకున్నారు. శనివారం అష్టలక్ష్మి దేవి అలంకారంలో భక్తులకు అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈరోజు ఉభయకర్తలుగ శ్రీ రాజపూటి సింగరయ్య శ్రేష్టి సతీమణి లక్ష్మీ కుమారి కుమారుడు యోగేష్ నరసింహ, భార్గవ్ నరసింహ, మనవడు గీతాన్స్, మనవరాలు అల్లుడు మెంట కృష్ణ ప్రసాద్ సతీమణి హేమలత అండ్ శ్రీ తిరువీధి లక్ష్మణరావు శ్రేష్టి సతీమణి స్వప్న, కుమార్తెలు, అల్లుళ్ళు ధుప్పకుండా సందీప్ కుమార్, సతీమణి సింధుజ, కుమారుడు ధ్రువకుమార్ పువ్వాడ సత్య జయంత్, సతీమణి లక్ష్మీ దివ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులందరూ అమ్మవారిని దర్శించుకొని అమ్మవారి కృపా పాత్రలు కావాలని వారు పేర్కొన్నారు.

# శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవస్థానంలో వైష్ణవి దేవి అలంకారంలో అమ్మవారు



**(షణ్ముఖ వెలుగు, బద్వేల్, సెప్టెంబర్ 27)**

బద్వేల్ పట్టణంలోని పోరుమామిళ్ల రోడ్డులోని శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవాలయంలో శుక్రవారం దసరా ఉత్సవాలలో భాగంగా ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ ఓరుగంటి సీతారామ శర్మ, ప్రసాదు ఆధ్వర్యంలో తెల్లవారుజాము నుండి స్వామివారికి వివిధ రకాల ప్రత్యేక పూజలను వైభవంగా నిర్వహించడం జరిగింది. శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవాలయం కమిటీ ఆలయ శాశ్వత ధర్మకర్త ప్రొద్దుటూరు కిషోర్ కుమార్, అధ్యక్షులు దేవతి సురేంద్ర, వైస్ ప్రెసిడెంట్ వడ్లపూటి నాగభూషణం, తిరివీధి లక్ష్మణరావు, ఓబులశెట్టి చిన్న సుబ్బరాయుడు, జాయింట్ సెక్రెటరీ చిప్పగిరి ఆంజనేయులు, దేవతి వెంకట సుధాకర్, యువజన సంఘం గౌరవ అధ్యక్షులు పత్తి సాయి పవన్, ప్రెసిడెంట్ చిన్ని సత్యనారాయణ, వైస్ ప్రెసిడెంట్ ప్రొద్దుటూరు సాయి కార్తీక్, ఇమ్మడిశెట్టి హరి మనోజ్, సెక్రెటరీ గూడూరు తరుణ్, నవీన్ సముద్రాల, అడ్వైజర్ కొప్పరపు తరుణ్, జాయింట్ సెక్రెటరీ మిట్ట సాయికుమార్, చీదెల్ల జగదీష్, ట్రెజరర్ ఓరుగంటి సాహసమిత్ర, కొప్పరపు గురు అంకిత్, జాయింట్ ట్రెజరర్ సముద్రాల సుబ్బారావు, మిట్టా సతీష్ కుమార్, పలువురు యువజన కమిటీ సభ్యులు తెలిపారు, రాత్రి వైష్ణవి దేవి అలంకారంలో అమ్మవారుభక్తులకు దర్శనమిచ్చారు.

శనివారం రాత్రి ఉభయకర్తలుగా కీర్తిశేషులు మిట్ట వెంకటరమణయ్య ధర్మపత్ని కీర్తిశేషులు సరోజనమ్మ వీర కుమారులు మిట్టా సుబ్బారావు ధర్మపత్ని సుజాత వీర కుమారుడు జగదీష్, కీర్తిశేషులు మిట్టా సత్యనారాయణ ధర్మపత్ని సువర్ణ కుమారుడు సాయికుమార్ వీరి అల్లుడు విశ్వనాథం వెంకట త్రివిక్రమ్ కుమార్ ధర్మపత్ని సుకన్య , మిట్టా రమేష్ బాబు ధర్మపత్ని కళ్యాణి కుమారులు నితీష్, తనుష్ కుమార్తె జయశ్రీ తను స్టీఫెన్ సెంటర్ వారి కుటుంబ సభ్యులకు స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ప్రసాదాలను అందజేయడం జరిగింది. దసరా మహోత్సవం పురస్కరించుకొని స్వామివారిని దర్శించుకునేందుకు భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చి కాయా, కర్పూరం సమర్పించుకొని తమ మొక్కులను తీర్చుకున్నారు. ఆలయానికి వచ్చిన భక్తులకు కమిటీ సభ్యులు ప్రత్యేక తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కమిటీ సభ్యులు భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## వాసవి మాత అమ్మవారిని దర్శించుకున్న వార్త బ్యూరో రఘునాథ్, పలువురు జర్నలిస్టులు

**(షణ్ముఖ వెలుగు, బద్వేల్, సెప్టెంబర్ 27)**

దసరా శరన్నవరాత్ర మహోత్సవం సందర్భంగా శనివారం మధ్యాహ్నం కడప, అన్నమయ్య ఉమ్మడి జిల్లాల వార్త జాతీయ దినపత్రిక బ్యూరో రఘునాథ్, సీనియర్ సర్కులేషన్ మేనేజర్ వెంకటేశ్వరరావు, బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ భూమిరెడ్డి వెంకటేకష్, అర్బన్ రిపోర్టర్ వివి రమణ, పోరుమామిళ్ల రిపోర్టర్ కేశవరెడ్డి, సిద్ధవటం రిపోర్టర్ నాగరాజా, కలసపాడు రిపోర్టర్‌తో పాటు పలువురు వాసవి మాత అమ్మవారిని దర్శించుకోవడం జరిగింది. అమ్మవారిని దర్శించుకున్న పలువురికి ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కొండపల్లి చిన్న సుబ్బారావు, సెక్రెటరీ కొలిశెట్టి నాగరాజా, యువజన సంఘం అధ్యక్షులు భూపాలం రాఘవేంద్రరావు, వైస్ ప్రెసిడెంట్ పైడిమర్రి సురేష్ బాబు, పైడిమరి సుబ్రహ్మణ్యం, సెక్రెటరీ ఉరిమి బ్రహ్మేంద్ర, జాయింట్ సెక్రెటరీ యాదళ్ళ పవన్, చింతకుంట రవి ట్రెజరర్ మాలపాటి హరీష్ కుమార్, జాయింట్ ట్రెజరర్ గుంట్ల సత్యం, యువజన కమిటీ సభ్యులు అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శాలువాతో సత్కరించి అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.





## జీఎస్టీ సంస్కరణల వల్ల ప్రజలకు మేలు

**(షణ్ముఖ వెలుగు, నూజండ్ల, సెప్టంబర్ 27)**

సూపర్ జీఎస్టీ తో ప్రజలందరికీ పెద్ద మేలు జరుగుతుందని ఎంపీపీ మేడం జయరామరెడ్డి అన్నారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి పావులూరు ఉమాదేవి మాట్లాడుతూ జీఎస్టీ సంస్కరణల వల్ల నిత్యవసర సరుకులు, గృహోపకరణాలు, ఔషధాలు, విద్య, స్టేషనరీ ఉత్పత్తులు, వస్త్రాలు, క్రీడ వస్తువులు, రవాణా, హోటల్ రంగాలలో పన్నులు తగ్గుతాయని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు గ్రామాలలో దసరా నుండి దీపావళి వరకు ప్రచార కార్యక్రమాలు నిర్వహించబడతాయని తెలియజేశారు. తగ్గిన జిఎస్టి రేట్లు వివరాలుతో కూడిన బోర్డులను ఏర్పాటు చేయాలని పంచాయతీ కార్యదర్శులకు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు జడ్డా సుబ్బులు రామయ్య, ఆయాగ్రామాల సర్పంచులు, మండల విద్యాశాఖ అధికారి కాకర్ల సత్యనారాయణ, జీఎస్టీ ఎగ్జిక్యూటివ్ అధికారి వెంకటేశ్వరరావు, నూజెండ్ల సొసైటీ చైర్మన్ బచ్చు అంజిరెడ్డి, పంచాయతీరాజ్ ఏఈ అల్లాబక్షు, హౌసింగ్ ఏఈ యలమంద, ఏపీఓ ఆంజనేయరాజు, బిజెపి సీనియర్ నాయకులు ఎండ్లూరి వీరయ్య, పంచాయతీ కార్యదర్శులు, వెలుగు సీసీలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టరేట్‌లో సూపర్ జిఎస్టీ, సూపర్ సేవింగ్స్ హెల్ప్ డెస్క్

జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్







**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, సెప్టెంబర్ 27)**

సూపర్ జిఎస్టీ ,సూపర్ సేవింగ్స్ పై జిల్లా కలెక్టరేట్ కు వచ్చే ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. జిఎస్టీ కమీషనర్ మురళికృష్ణతో కలసి శనివారం జిల్లా కలెక్టరేట్ నందు సూపర్ జిఎస్టీ, సూపర్ సేవింగ్స్ హెల్ప్ డెస్క్ ను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సూపర్ జిఎస్టీ తగ్గింపు,సూపర్ సేవింగ్స్ పై జిల్లా కలెక్టరేట్ కు వచ్చే ప్రజలకు అవగాహన కల్పించాలని సంబంధిత శాఖ అధికారుల ను ఆదేశించారు. వాహనాలు, ఎలక్ట్రానిక్, మందులు,వస్త్రాలు, నిత్యవస వస్తువుల పై జిఎస్టీ తగ్గింపు ఉందన్న వివిధ అంశాలపై ప్రజలకు పూర్తి అవగాహన చేయాలన్నారు.అంతకు ముందు మినీ వీడియో కాన్ఫరెన్స్ హల్ నందు జిల్లా ఎస్పీ ఉమామహేశ్వరరావు, జిఎస్టీ కమిషనర్ మురళి కృష్ణ, డ్వామా పి డి విజయలక్ష్మి, కలెక్టరేట్ ఏఓ మల్లిఖార్జునరావులతో కలసి సూపర్ జిఎస్టీ, సూపర్ సేవింగ్స్ పై ముద్రించిన కరపత్రాలను ఎస్పీ, జిల్లా కలెక్టర్ విడుదల చేశారు.

## జాయింట్ ఎల్‌పీఎంల స్థానంలో సింగిల్ ఎల్‌పీఎంలు కేటాయింపునకు నిర్ణయం



**(షణ్ముఖ వెలుగు, అద్దంకి, సెప్టెంబర్ 27)**

మండలంలోని మణికేశ్వరం గ్రామంలో శనివారం భూ రీసర్వే కు సంబంధించి గ్రామ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తహసీల్దార్ చరణ్ హాజరయ్యారు. తహసీల్దార్ మాట్లాడుతూ గ్రామాలలో వ్యవసాయ,వాణిజ్య భూము లకు సంబంధించి ఎన్నో ఏళ్లుగా రెవెన్యూ శాఖ పాత సర్వే రికార్డుల ప్రకారమే లావాదేవీలు కొనసాగేవని. సింగిల్ ఎల్ పీఎంలకు బదులు జాయింట్ ఎల్‌పీఎంల వారికి న్యాయం చేసేందుకు ప్రభుత్వం నడుం బిగించిందని. జాయింట్ ఎల్‌పీఎం(ల్యాండ్ పార్సిల్ మ్యాప్)ల స్థానంలో సింగిల్ ఎల్‌పీఎంలు కేటాయించేందుకు నిర్ణయించిందన్నారు. గ్రామ టీడీపీ నేత షేక్ కరిముల్లా మాట్లాడుతూ గుండ్లకమ్మ ప్రాజెక్టు ముంపు గురైన భూముల వివరాలు సింగిల్ ఎల్ పీఎం లేకపోవడంతో రైతులకు వ్యవసాయ రుణాలు మంజూరు కావడం లేదని , గత వైసీపీ సర్కారు భూముల రీసర్వే నిర్వాకంతో నానా యాతనలు పడుతున్న అన్నదాతలకు కూటమి ప్రభుత్వం ఊరటనిచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐటిడిపి నియోజకవర్గ అధ్యక్షుడు షేక్ కరిముల్లా స్థానిక తెదేపా నేతలు షేక్ బడావలి, మౌలాలి, ఆదినారాయణ, మాధ్యూస్, వర్ధన్, ఎంఆర్ఐ శంకర్, సర్వేయర్, విఆర్ఓ, తదితరులు ఉన్నారు.

# నాలా చట్టం రద్దుతో సులభంగా నిర్మాణ అనుమతులు

## యాగంటి మల్లికార్జునరావు




(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, సెప్టంబర్ 27)

నాలా చట్టం రద్దు వలన స్థిరాస్థిరంగానికి ఊరట లభిస్తుంది అని, తద్వారా సులభంగా నిర్మాణ అనుమతులు లభించడం జరుగుతుందని, పారిశ్రామిక రంగం అభివృద్ధి చెంది యువతకు ఉపాధి అవకాశాలు కలుగుతాయని మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నాలా చట్టం రద్దు చేస్తూ కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఆయన హర్షించారు. గతంలో పారిశ్రామిక పెట్టుబడులు రావాలన్నా, వెంచర్లు వేయాలన్న భూమి మార్పిడి కోసం కార్యాలయాలు చుట్టూ ఏళ్ల తరబడి తిరగడం, ప్రజా ప్రతినిధులకు అధికారులకు ముడుపులు చెల్లించాల్సిన అవసరం ఉండేదని, అలాంటి వాటికి చెక్ పెట్టే విధంగా పారిశ్రామికవేత్తలకు ఊరట కలిగించేలా కూటమి ప్రభుత్వం గురువారం జరిగిన అసెంబ్లీ సమావేశాలలో నాలా చట్టాన్ని రద్దు చేయడం ఒక చారిత్రాత్మక నిర్ణయంగా అభివర్ణించారు. పారిశ్రామిక రంగాన్ని, పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయడానికి కూటమి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం హర్షించదగ్గ విషయం అన్నారు. వివిధ నిర్మాణాలకు అనుమతుల్లో జాప్యంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, ప్రజలు వ్యాపారస్తుల సమస్యల కు ఈ చట్టం రద్దు తో పరిష్కారం లభిస్తుందని ఆయన తెలిపారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో భాగంగా ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని ఆయన గుర్తు చేశారు. గతంలో వ్యవసాయ భూమిని వ్యవసాయతర అవసరాలకు వినియోగించుకునేందుకు జాప్యం జరగడం వలన స్థిరాస్తి పారిశ్రామిక రంగ పురోగతిపై తీవ్ర ప్రభావం చూపుతోందని దాని ద్వారా అనుమతి కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగడానికి సుమారుగా ఆరు నెలల సమయం పడుతుందని , ఈ జాప్యం ద్వారా పెట్టుబడిదారులు తీవ ఇబ్బందులు పడుతున్నారని ఆయన తెలిపారు. ఈ నాలా చట్టం రద్దు ద్వారా ప్రజలకు పెట్టుబడిదారులకు ఊరట కలిగిస్తుందని ఆయన అన్నారు. విజినరీ గల నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి ,ప్రజల ఇంటి నిర్మాణాన్ని సులభతరం చేయడానికి ,అనేక పరిశ్రమలను స్థాపించడానికి, పెట్టుబడిదారులను ప్రోత్సహించడానికి ఈ నాలా చట్టాన్ని రద్దు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. నాలా చట్టాన్ని రద్దు చేయడం ద్వారా ల్యాండ్ కన్వర్షన్ ఫీజు పూర్తిగా రద్దు అవుతుందని దాని ద్వారా ప్రభుత్వానికి సుమారుగా 140 కోట్ల ఆదాయం తగ్గిన పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి చేసి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. ఐదు ఆరు సంవత్సరాలుగా నష్టాలలో ఉన్న స్థిరాస్తి రంగాన్ని అభివృద్ధి చేయడానికి కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అభినందనీయం అన్నారు. నాలా చట్టం రద్దు వలన రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధి చెందడం తద్వారా రిజిస్ట్రేషన్లు పెరిగి ప్రభుత్వానికి ఆదాయం కూడా పెరగడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడంతో పాటు, డీఎస్సీ ద్వారా యువతకు ఉద్యోగ అవకాశాలను కల్పించి, అన్ని రంగాల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తుందని భావితరాల భవిష్యత్తు కోసం మరెన్నో కార్యక్రమాలను ఈ కూటమి ప్రభుత్వం చేపడుతుందని యాగంటి మల్లికార్జునరావు ఆశాభావం వ్యక్తం చేశారు.

# జిల్లాలో యూరియా అందుబాటులో ఉంది

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్



(షణ్ముఖ వెలుగు, బాపట్ల, సెప్టెంబర్ 27)

జిల్లాలో యూరియా అందుబాటులో ఉంది రైతులు వచ్చి యూరియా తీసుకొనివేళ్ళవచ్చునని జిల్లా జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం బాపట్ల జిల్లా లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఆర్ ఎస్ కె లు మరియు పి ఏ సి ఎస్ కేంద్రాల 15 ద్వారా 235 మెట్రిక్ టన్నుల యూరియా ను 2765 మంది రైతులకు పంపిణీ చేయడం జరిగిందని, ఇంకా 225 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటు లో ఉందని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు

# బాపట్ల డంపింగ్ యార్డ్‌లోని లెగిసిని నిర్దిష్ట కాలపరిమితి లోపు తరలించాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్

(షణ్ముఖ వెలుగు, బాపట్ల, సెప్టెంబర్ 27)

బాపట్ల డంపింగ్ యార్డ్ లోని లెగిసిని నిర్దిష్ట కాలపరిమితి లోపు తరలించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. శనివారం, బాపట్ల జమ్ములపాలెం రోడ్డులోని డంపింగ్ యార్డ్ ను జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ పరిశీలించారు. డంపింగ్ యార్డ్ లోని యంత్రాల పనితీరును,డంపింగ్ యార్డ్ లో ఉన్నటువంటి చెత్త రీసైక్లింగ్ పై మున్సిపల్ కమిషనర్ ను ఆయన ఆరా తీశారు. డంపింగ్ యార్డ్ లోని చెత్తను రీసైక్లింగ్ చేసే పనిని గుంటూరులోని ఎంఎస్ తారుని అసోసియేషన్ వారు చేపట్టారని, వారు మార్చి 2025న అవార్డు పొందే నాటికి యార్డులో 46,264 మెట్రిక్ టన్నుల చెత్త ఉందని, అందులో ఇప్పటివరకు 40 వేల మెట్రిక్ టన్నుల చెత్తను ప్రాసెసింగ్ చేసినట్లు బాపట్ల కమిషనర్ కలెక్టర్ వివరించారు. 10,000 టన్నుల కంటే తక్కువ చెత్త ఉండే మున్సిపాలిటీలలో రీసైక్లింగ్ యంత్రాల అమరిక కష్టతరమని, ఆ చెత్తను దగ్గరలో ఉన్నటువంటి మున్సిపాలిటీల డంపింగ్ యార్డులో డంపింగ్ చేసి అక్కడ రీసైక్లింగ్ చేసి తరలించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మున్సిపల్ మరియు అడ్మినిస్ట్రేషన్ శాఖ మాత్యులు తెలిపారని, రేపల్లె మున్సిపాలిటీకి సంబంధించిన చెత్త బాపట్ల డంపింగ్ యార్డ్ లో డంపింగ్ చేయడం జరుగుతుందని బాపట్ల మున్సిపల్ కమిషనర్ జిల్లా కలెక్టర్ కు వివరించారు. డంపింగ్ యార్డ్ లోని చెత్తను యుద్ధ ప్రాతిపదికన ప్రాసెసింగ్ చేసి అక్టోబర్ 2వ తేదీ నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తారుని అసోసియేషన్ వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, మున్సిపల్ శాఖ అధికారులు పాల్గొన్నారు.







# వివాహ వేడుకల్లో పాల్గొన్న పలువురు నాయకులు



(షణ్ముఖ వెలుగు, మర్రిపూడి, సెప్టెంబర్ 27)

మండల కేం మర్రిపూడి గ్రామంలో గురిజాల వారి వివాహా మహొత్సవంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్ పి,ఎం ఈ ఎఫ్ నాయకులు బోంత ఏసుదాసు మాదిగ,తోరటి అనంద్ మాదిగ, శాంతి ఆంధ్ర పత్రిక ఎడిటర్ గురిజాల బాబురావు,మండల టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు గురిజాల పోలయ్య,కల్వరి భవన తాపీ మేస్త్రిల యూనియన్ నాయకులు గురిజాల రాజు, గురిజాల ప్రసాద్,గురిజాల సామెలు తదితరులు పాల్గొన్నారు.

# బాలకృష్ణ క్షమాపణ చెప్పాలి



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, సెప్టెంబరు 27)

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పై అసెంబ్లీ వేదికగా హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ అనుచిత వ్యాఖ్యలు చేయడం హేయాకరమని జడ్పిటిసి బెజవాడ వెంకటేశ్వర్లు, వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ దుద్దుగుంట మల్లికార్జున రెడ్డి అన్నారు. మండల కేంద్రమైన పొన్నలూరులో శనివారం వారు మాట్లాడుతూ అసెంబ్లీలో మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డిని, మెగాస్టార్ చిరంజీవిని అవమాన పరిచేలా మాట్లాడటం ఆయన విజ్ఞతను తెలియజేస్తుందన్నారు. బాలకృష్ణ సందర్భం లేకుండా అధికార మదంతో మాట్లాడుతున్నారని, కూటమి నేతలు అసెంబ్లీలో ప్రజా సమస్యలపై చర్చించకుండా నిత్యం జగన్ పై ఏడుపుతో కాలం వెల్లదిస్తున్నారు. సినిమా పెద్దలను గౌరవించి వారి సమస్యల పరిష్కారానికి కృషిచేసిన జగన్ పై విషం చిమ్మటం దారుణమన్నారు. వెంటనే బాలకృష్ణ మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# జలవనరుల శాఖ ద్వారా జిల్లాలో చేపడుతున్న వివిధ రకాల పనులను సకాలంలో పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్



(షణ్ముఖ వెలుగు, బాపట్ల, సెప్టెంబర్ 27)

జలవనరుల శాఖ ద్వారా జిల్లాలో చేపట్టుతున్న వివిధ రకాల పనులను సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ తెలిపారు. గుంటూరు సర్కిల్ పరిధిలోని జలవనులశాఖ ద్వారా జిల్లాలో చేపట్టుతున్న వివిధ రకాల పనులకు సంబంధించి శనివారం జిల్లా కలెక్టరేట్ లోనే మినీ వీడియో కాన్ఫరెన్స్ హల్ నందు జలవనరుల శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గుంటూరు సర్కిల్ పరిధిలోని బాపట్ల జిల్లాలో జలవనరుల శాఖ ద్వారా చేపట్టుతున్న వివిధ రకాల పనులను సకాలంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులు ఆదేశించారు.జిల్లాలో ఎక్కడ ఎక్కడ అర్జింటు పనులు చేపట్టవలసివుందో వాటిని వెంటనే పూర్తి చేయాలన్నారు. జిల్లాలో ప్రతి ఎకరాకు సాగు నీరు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. వ్యవసాయ, భూగర్భ జలాలు, పంచాయతీరాజ్ శాఖలతో సమన్వయం చేసుకొని జలవనుల శాఖ పనిచేయాలన్నారు, పచ్చదనం (గ్రీన్) ఆంధ్రప్రదేశ్ చేయాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముఖ్య ఉద్దేశమ న్నారు. కెనాల్ ప్రాంతాలలో మొక్కలు నాటాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.జిల్లాలో 716 వివిధ రకాల పనులు చేపట్టడం జరుగుతుందని అందులో 148 పనులు పూర్తి చేయడం జరిగిందని, మిగిలిన 568 పనులు వివిధ దశలలో పనులు జరుగుతున్నాయని (జిల్లా వాటర్ రిసోర్సెస్ అధికారి) అబా అబుతలీమ్ కలెక్టర్ కు వివరించారు. ఈ సమావేశంలో ఈ ఈ లు మురళీకృష్ణ, సుధాకర్, ప్రేమ కుమార్, సతీష్, శివరామ్ ప్రసాద్, డిఈలు మల్లిఖార్జునరావు, జాకీర్, ధనలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com